REGD. NO. A. 40

29-1-54 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 26	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 5

ఆంధ్రశాసనసభలో కాంగ్రెస్‌పార్టీ సంఖ్య ఒకటి పెరిగింది

ఆంధ్రశాసనసభలో కాంగ్రెస్‌పార్టీ సంఖ్య 46 నుండి 47 కు పెరిగింది. ఇటీవల లోక్‌పార్టీకి రాజీనామా యిచ్చిన కూనిశెట్టి వెంకటనారాయణదొర కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీలాద్రిరావురెడ్డిగారు మాత్రం యింకా చేరలేదు. వీరంతా చేరితే కాంగ్రెస్‌పార్టీ సంఖ్య 50 కు పెరగవచ్చు. సంజీవరెడ్డిగారి విశాఖ, శ్రీకాకుళంజిల్లాల పర్యటన యీమాత్రమైనా పార్టీ సంఖ్యను పెంచకుండా వుంటుందా అని రాజకీయజ్ఞుల వూహ.

అందరిదృష్టీ విశాఖ, శ్రీకాకుళం జిల్లాలమీదే!
వున్నకాలం వుపసంఘ నియామకాలతో సరిపోతే, పరిష్కారమెప్పుడు?

ఇదివరకటా అన్నిరోడ్లు రోమునకు దారితీసే అనే సామెత వుండేది. అంటే రోమ్ అంత ప్రముఖ స్థితిలో వుండేదన్నమాట. కాని ఈనాడు - ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినంతవరకు - అందరు రాజకీయ నాయకుల దృష్టి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలమీదే కేంద్రీకృతమౌతున్నది. ఈ రెండు జిల్లాలమీద యీ నాయకులకు అవ్యాజానురాగం క్రొత్తగా పుట్టుకొనివచ్చినాగు. రాజకీయ లాభాలకు యీ రెండు జిల్లాలు బహుచక్కగా వుపయోగపడుతున్నాయి. గత రెండు సంవత్సరాలు ప్రభుత్వం నిలబడగలిగిందంటే, ఆ కీర్తి కలిగినవి విశాఖపట్నాల కివ్వక తప్పదు గదా!

కాని గత యెన్నికలలో చూస్తే ఆ రెండు జిల్లాలలోని 29 స్థానాలకుగాను 5 స్థానాలు మాత్రమే కాంగ్రెసు సంపాదించుకోగలిగింది. అసలు విశాఖజిల్లాలో ఒక్కస్థానం కూడా కాంగ్రెసుకు రాలేదు. అట్లాగే లోక్‌పార్టీ గౌరవాన్ని కాపాడింది, ప్రజాసోషలిస్టుపార్టీ పరువునిలబెట్టిందీ యీ రెండుజిల్లాలే. అందువల్ల వీటిని రాజకీయపార్టీల గౌరవాన్ని నిలబెట్టే జిల్లాలంటే బహుచక్కగా వుంటుందేమో!

ఎన్నికలలో దెబ్బతీసినా, ఆ తర్వాతనైనా ప్రభుత్వరక్షణకు వచ్చినందుకు మంత్రివర్గానికి ప్రత్యేక అభిమానం కలగడం సహజం. ఆ పైన విశాఖజిల్లా యీ దఫా పక్కకొమ్మునొక్కింది. చూడండి. కాంగ్రెసుకు యీ జిల్లాలో ఒక్కసీటు రాకపోయినా, మంత్రిత్వం మాత్రము తప్పక లభ్యమౌతున్నది. రాజాజీ మంత్రాంగములో కల్లూరు వెంకటకృష్ణారావుగారు, నేటి ఆంధ్ర మంత్రాంగంలో తెన్నేటి విశ్వనాథం గారు వున్నారు. అందువల్లనే కాంగ్రెసు ఆ జిల్లాలపై ఎక్కువదృష్టిని యిప్పుడు కేంద్రీకరిస్తున్నది. సంజీవరెడ్డిగారు ప్రచారం చేశారు, గోపాలరెడ్డిగారు పర్యటిస్తున్నారు ....అట్లానే తక్కినవారుకూడా! యీ పర్యటనల వుద్దేశ్యం కాంగ్రెసుశక్తులను సంఘటితపరచడం, క్రొత్తవారికి ఆకర్షణ కలుగజేయడంగా వుంటుంది. దానిని ఎవ్వరూ ఆక్షేపణచేయరు.

కాని అసలు మంత్రివర్గమే ఆ రెండు జిల్లాలపై ప్రత్యేకాభిమానాన్ని చూపుతున్నది. అది అవ్యాజం కావచ్చు, అవకాశవాదం కావచ్చు. అది తర్వాత విషయం. రాయలసీమ బోర్డు క్రింద చేర్చాలంటే ముందు ఆ జిల్లాలే కనిపించాయి. హైకోర్టు, రాజధాని ప్రతిపత్తి యీ విషయంలో ఎలాంటి ఆసక్తి చూపని విశాఖ కోరింది. ఇక కేంద్రప్రభుత్వమిచ్చే 5 కోట్ల రూపాయలలో, మైనరు యిరిగేషను పనులక్రింద యీ రెండుజిల్లాలకు రెండుకోట్లు యిస్తారట. ఇక తక్కిన రాష్ట్రాన్ని 11 జిల్లాల మీద ఎట్లా పంచుతారో? నేటి మంత్రాంగానికి రాయలసీమజిల్లాలు; శ్రీకాకుళం, విశాఖలు తప్ప - తక్కిన మండలాలే కనిపించటంలేదు.

మంత్రివర్గంలో జిల్లాలకు ప్రతినిధివున్నారు కాబట్టి రాయలసీమ; రాజకీయంగా కలిగే లాభాన్ని కాంక్షించి కాబట్టి విశాఖజిల్లాలు వీరి దృష్టిలో వుంటున్నాయన్నమాట!

ఈ విశాఖజిల్లాలపట్ల మంత్రివర్గం చూపే ప్రత్యేక ప్రేమను గమనిస్తే సామాన్యులు రాజకీయంగా యిది అంత [illegible] అని

(శేషం 6 పేజీలో)



కాంగ్రెస్‌నేత, పూజ్యనాయకుడు పండిట్ జవహర్లాల్‌జీ

'కేవలం తిండిమాత్రమే జీవిత పరమార్థంగాదు'

విద్యార్థులలో కళాజిజ్ఞాస పెంపొందించాలని శ్రీ గోపాలస్వామి ఉద్ఘాటన

కావలిలో సాంస్కృతికోత్సవాలు

'విశ్వోదయ' ఆధ్వర్యాన కావలిలో 16 నుండి 24 తేదీవరకు సాంస్కృతిక మహోత్సవాలు కోలాహలంగా, హృదయ రంజకంగా, ఆకర్షణీయంగా, జయప్రదంగా జరిగాయి. కవులు, పండితులు, వేదాంతులు, గాయకులు ...... ఆంధ్రదేశంలో సాహిత్య, కళారంగాలలో పేరున్న వారందరూ యీ 'విశ్వోదయ' గద్దెనుండి మహోపన్యాసాలిచ్చారు.

16 తేది ప్రారంభోత్సవం ఆంధ్ర విశ్వవిద్యాలయపు ప్రో-ఛాన్సలర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన, ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ గోపాలస్వామిగారిచే గావించబడింది. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ మోటుపల్లి రామానుజరావు నాయుడుగారు సదస్యులకు స్వాగతం చెప్పారు.

గోపాలస్వామిగారు నేటి విద్యావిధానాన్నిగూర్చి మాట్లాడారు. "పాశ్చాత్య పరిపాలకుల ప్రభావంవల్ల మన విద్యావిధానం గుమాస్తాలను సృష్టించేదిగా రూపొందింది 1937 నుండి మన ప్రభుత్వాలన్నీ దీనిని మార్చివేస్తున్నవి. నేడు అన్ని కళాశాలలో సైన్సుకే ప్రాధాన్యమిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులలో కళాదృష్టి వ్యర్థమైంది. సైన్సు విద్యార్థులకు కళాజ్ఞానం వుండుటలేదు. ఈ కళాశాలలో సైన్సు ప్రవేశపెట్టనందుకు సంతోషిస్తున్నాను. విద్యార్థి పదిహేనవఏటనే అతని భావిజీవితానికి అవసరమైన ప్రత్యేకవిద్యలో ప్రవేశించాలి. మన విద్యావిధానంలో కళలకుకూడా ఎక్కువ ప్రాముఖ్యమీయవలసివున్నది. గ్రీసు ఆదిగాగల పాశ్చాత్యదేశాలలో కవిత్వము, సంగీతము, నృత్యము, శిల్పము, చిత్రలేఖనము అత్యున్నత స్థానాన్ని ఆక్రమించినవి. [illegible] చెప్పినట్లు కేవలము తినుటయే జీవిత పరమార్థం గాదు. అది పశుప్రవృత్తి. నల్లని సంకల్పాలుగా జీవాలయ నిర్మాణాలు జరగడంలేదు. శిల్పమందు ఎంత నిరాదరణవుండేది యిది చెల్ల

> **'విశ్వోదయ' సాంస్కృతిక మహోత్సవములు**
>
> ★ ★ ★
>
> అపురూపమైన తొమ్మిది రోజుల కార్యక్రమం
>
> ★ ★
>
> ఇస్కా వసంతకుమార్

దిస్తుంది. కళలు మానసికానందమును కల్గించును. అట్టి ఆనందము అందరికి అవసరం. ధనాభావంవలన ప్రభుత్వం వీటిపట్ల ఆదరణ చూపలేకపోయినా, ప్రజలైనా, యిలాటి సాంస్కృతికోత్సవాలద్వారా ప్రజలలో కళాభిరుచి రేకెత్తించవలెను" అన్నారు శ్రీ గోపాలస్వామిగారు.

సభాధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు లలితకళలను ప్రోత్సహించాలని వుద్బోధించారు.

శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డిగారి మంగళవచనాలతో ప్రారంభోత్సవ సమావేశం ముగిసింది.

విఖ్యాత వీణా గాయకులు శ్రీ ఈమని శంకరశాస్త్రిగారి వీణాగానం శ్రోతలను గిలిగింతలు పెట్టింది.

తర్వాత కావలి కళాశాల విద్యార్థులు ఆత్రేయగారి 'విశ్వశాంతి'ని ప్రదర్శించారు.

ఆంధ్రుల పండుగలు

17 తేది వుదయం సమావేశంలో మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి ప్రొఫెసరు డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు ఆంధ్రుల పండుగలనుగూర్చి వుపన్యసించారు. ఇతరుల పండుగలవలెగాక, తెలుగువారి పండుగలలో జాతీయ ధర్మాలు వెల్లడియగుచున్నావని, ప్రొఫెసర్ గారు వుద్ఘాటించారు. నోములు, వ్రతాలు, పండుగల ప్రత్యేక ధర్మాలను, వానికిగల నిమిత్తాలను నిరూపించిరి.

మతము — వేదాంతము

మధ్యాహ్నం 'మతము - వేదాంతము' అన్న విషయంపై మద్రాసు యూనివర్సిటీ రీడరు డాక్టరు టి. యం. పి. మహాదేవన్ గారు గంభీరంగా వుపన్యసించారు.

సోక్రటీసు, ప్లేటో, దేకార్ట్ ఆదిగాగల వారు వేదాంతప్రచారాన్ని చేశారని, వారి వేదాంత మార్గమునకు - భారతీయ మార్గమునకు చాల భేదమున్నదని, మనదేశంలో మతము - వేదాంతము కలిసియున్నవని, దుఃఖనివృత్తికి మార్గాన్వేషణే వేదాంత ముఖ్యోద్దేశ్యమని, వేదాంత విజ్ఞానమువలన సర్వమానవ సౌభ్రాతృత్వము పెంపొందుతుందని, విద్యార్థులలో వేదాంత జిజ్ఞాస ప్రోత్సహించాలని మహాదేవన్ గారు వుద్బోధించారు.

మహాయాత్ర

— నారపరెడ్డి —

అదృష్టపుదేవత రెక్కలచప్పుడు
వినిపిస్తుందను మాకపుడప్పుడు
ఆపిట్టకోసమై మాచెయిజాపిన
ఎగిరిపోవునది ఎటకోతురున
ఆకాకరములు ముడిచినకిణముల
బంగరుపిట్టల రెక్కల తళతళ
ఆశనిరాశల పడుగుపేకలేస్తూ
రంగులజీవిత వస్త్రంనేస్తూ
కాలప్రవాహపు అలలవుయ్యెలల
కష్టసుఖంబుల చీకటివెలుగుల
పడి పడిపడిగా కొట్టుకపోతూ
మునిగితేలుతూ తేలిమునుగుతూ
మృత్యుమనోహరి నవమధుశాలకు
పోతున్నామిటు చిరవిశ్రాంతికి.

బి. యస్. రెడ్డి, కృష్ణశాస్త్రిగార్లకు సన్మానం

చిత్రకళా ప్రదర్శనం

తరువాత చిత్రకళా ప్రదర్శనాన్ని శ్రీ విస్సా అప్పారావుగారు ప్రారంభించారు. ఇందు నందలాల్ బోస్, అడవి బాపిరాజు గారలవంటి సుప్రసిద్ధ చిత్రకారుల చిత్రాలు మాత్రమేగాక, హెచ్. వి. రామగోపాల్, కె. శ్రీనివాసులు, ఆర్. కృష్ణరావు, ఏ. బాలకృష్ణన్, పిలకా లక్ష్మీనరసింహమూర్తి, వై. నాగేశ్వరరావు, కె. సుబ్బారావు, పి. విజయలక్ష్మి, వి. రామమూర్తి, టి. శేషగిరిరావు, యం. కృష్ణమూర్తి, వి. వి. యస్. శాస్త్రిగారల చిత్రాలు, కాలేజి విద్యార్థులు కుమార్, దామోదరం గారల బొమ్మలు ప్రదర్శింపబడ్డాయి.

సాయంకాలం సమావేశంలో నటరాజ శ్రీ రామకృష్ణగారు నృత్యమునుగూర్చి అభినయపూర్వకంగా వుపన్యసించిరి. [illegible] నృత్యంలోని భావాలను సామాన్యులుకూడా అర్థం చేసుకోగలరని రామకృష్ణగారన్నారు. నటనలోని ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్విక భావాలనుగూర్చి వివరించారు. లాస్యము, తాండవములను అభినయించారు. కూచిపూడి, పెండ్లిటూరు, జానపద, ఆటవిక నృత్యభంగిమలను ప్రదర్శించి చూపారు.

తర్వాత రేడియో గాయకులు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు సంగీతం వినిపించారు.

6 గంటలకు కావలి హైస్కూలు విద్యార్థులు 'రూపాయ' ప్రదర్శించారు.

19 తేది వుదయం సంస్కృత వాఙ్మయాన్నిగూర్చి శ్రీ పిన్నంరాజు సుబ్రహ్మణ్యంగారు వుపన్యసించారు. సాయంకాలం 'ఒథెల్లో' నాటకాన్ని కళాశాల అధ్యాపకవర్గం ప్రదర్శించింది.

ప్రసిద్ధకవులు, పండితులు, నటులు, గాయకులు పాల్గొన్నారు

అనంతరం నాటకపోటీలు జరిగాయి. అల్లూరు రామకృష్ణా హైస్కూలువారు 'వాస్తవం'ను, కావలి కళాశాలవారు 'రిక్షావాడు' నాటకాన్ని ప్రదర్శించారు.

సంగీతం, నృత్యం

18 తేది వుదయం క్షేత్రయ్యపదాలు - సంగీతాన్నిగూర్చి ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాల మాజీ ప్రిన్సిపాలు శ్రీ విస్సా అప్పారావుగారు ముచ్చటించారు. పదముల, కృతుల, కీర్తనల స్వరూపాలు వేరువేరుగా వున్నాయని, ప్రత్యేకముగా క్షేత్రయ్య పదాలలో సాహిత్య సంగీతాభినయములు పరాకాష్ఠ చెందాయని, సాహిత్యానుగుణంగా సంగీతం పాడించవలసి వున్నదని అప్పారావుగారు తెలియజెప్పారు.

సినిమా ఉత్తమమైన లలిత కళ

20 తేది సాయంకాలం సమావేశంలో సినిమా నటుడు శ్రీ యస్. వి. రంగారావు, వుత్తమ కథారచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు గారలు 'సినిమా ఒక లలితకళ' అనే విషయంపై వుపన్యసించారు.

అన్ని కళలకన్న సినిమా ఒక వుత్తమ లలితకళ అని రంగారావుగారన్నారు. పాత్రలో తాదాత్మ్యమందని నటుడు పాత్రలో జీవించలేడని వారన్నారు. పాత్ర విజయానికి, దర్శకుడు, నటుడు - యీ మువ్వురి సహకృషి, ప్రతిభపై ఆధారపడి వుండగలదన్నారు.

● [illegible] 8 పేజీలో



మహాత్రిఫలాది తైలము

* * * *

రక్తపోటు — నిద్రాభంగం — శిరోభ్రమ — మనోదౌర్బల్యములకు


డాక్టర్ సి. రామయ్యంగారు,

కల్యాణాశ్రమము — నెల్లూరు.

భారతదేశాన్ని అన్నపూర్ణచేయగల ప్రాజెక్టులు

ప్రథమ ప్రణాళికలో 140 ఇర్రిగేషన్ స్కీములు: 85 లక్షల ఎకరాలసాగు

స్వరాజ్య సంపాదనానంతరం రెండటి దశాబ్దిలో ఇండియా సాధించిన కృషిని భవిష్యత్ చరిత్రకారుడు చరిత్రాదినకృత్యం. ఆహారోత్పత్తిని సాధించుటకు, లొంగుబాటు కాని నదులను మచ్చిక చేయుటకు యాంత్రిక శాస్త్రీయ సాంకేతికమైన మానవశక్తిని అనేక కష్టాలకోర్చి సాగించిన బహుళకృషిని అతడు మెచ్చుకో గలడు. అట్టి బ్రహ్మాండమైన పనులను కొన్ని పాటి అనుభవంతో 1956 సంవత్సరానికి హీరాకుడ్ లో ప్రపంచంలోకెల్లా పొడుగాటి ఆనకట్టను, 1959 నాటికి భాక్రాలో ప్రపంచములో రెండవ ఎత్తయిన నిడుపాటి ఆనకట్టను నిర్మించనున్నారు. దేశవిభజన, జనాభివృద్ధి కొందుమన్న జనాభాదృష్ట్యా ప్రజల ఆహార అవసరములకనుగుణ్యంగా దేశంయొక్క ఆహార సమస్యను శాశ్వతంగా పరిష్కారం గావించుటకు అనేక బహుళార్థ సాధక నదీలోయ, మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులను నిర్మించుటకు చర్యలు తీసికోబడినవి.



అమెరికాలోని కాలిఫోర్నియా స్టేటులో సెంట్రల్ వ్యాలీ ప్రాజెక్టు ఈ చిత్రంలో విధంగా ఎన్నో వేలఎకరాలు యీ ప్రాజెక్టువల్ల సాగుకువచ్చింది.

పంచవర్ష ప్రణాళిక స్కీములు

అనేక స్కీములు 1951 సంవత్సరంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో రూపొందించబడినవి. వాటిపై దాదాపు 153 కోట్ల రూపాయలు వెచ్చింపబడినవి. 1952 లో ఆమోదించబడిన ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 140 ఇరిగేషన్, 100 విద్యుచ్ఛక్తి స్కీములు 765 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుటకు నిర్దేశించబడినవి. ఆ స్కీములవల్ల అదనంగా 85 లక్షల ఎకరాలకు నీరు లభ్యమౌతుంది. 11 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది సంవత్సరానికి 21 లక్షల టన్నుల ఆహారం అదనంగా పండుతుంది. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కొన్ని పెద్దస్కీములు నిర్మించబడితే మొత్తం 169 లక్షల ఎకరాలకు నీటివసతి కల్గుతుంది. 14 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తియౌతుంది; సంవత్సరానికి 76 లక్షల టన్నుల ఆహారం అదనంగా పండగలదు.

నిర్మాణ విధానము

ప్రాజెక్టుల నిర్మాణబాధ్యత రాష్ట్రాలదే కాని, సాంకేతిక సలహాలు వాటి శక్తికి మించియున్నప్పుడే కేంద్రం ప్రమేయం కలిగించుకొంటుంది. హీరాకుడ్ స్కీము కేంద్రమే ఖర్చుచేసి నిర్మిస్తున్నది. కాక్రాపార్ స్కీముకు కలిసి రెండు రాష్ట్రాలూ ప్రభుత్వం పెట్టుబడి పెట్టడం, కేంద్రప్రభుత్వం నిర్మించడం జరుగుతున్నది. దామోదర్ లోయ ప్రాజెక్టుల నిర్మాణం దామోదర వ్యాలీ కార్పొరేషను అనే స్వతంత్రసంస్థ కొనసాగిస్తున్నది. కాని భాక్రానంగల్ ప్రాజెక్టును పంజాబు, పెప్సు, రాజస్థాను కలిసి; తుంగభద్రను ఆంధ్ర, మైసూరు, హైదరాబాదులు కలిసి; మాచ్ ఖండ్ ను ఆంధ్ర ఒరిస్సాలు కలిసి, మయూరాక్షిని పశ్చిమ బెంగాలు; దిగువ భవానిని మద్రాసు; ఘటప్రభ ఎడమకట్ట కాలువస్కీము, గంగాపూర్ ప్రాజెక్టును బొంబాయి నిర్మిస్తున్నాయి.

ప్రాజెక్టుల వివరాలు

పెద్ద ప్రాజెక్టులైన హీరాకుడ్, భాక్రానంగల్, డి. వి. సి. నిర్మాణం రెండవ పంచవర్ష ప్రణాళిక సమయంలోగాని పూర్తికావు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సర సమాప్తిలో కొన్ని ప్రాజెక్టులే పూర్తి అయినవి. మరికొన్ని పూర్తికానున్నవి. ఈ ప్రాజెక్టులవల్ల 1953 సంవత్సరాంతానికి అదనంగా 14 లక్షల 20 వేల ఎకరాలకు నీటిపారుదల సదుపాయం కల్గింది. 3 లక్షల 15 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. పంజాబులోని నంగల్ డాము, బొంబాయిలోని కాక్రాపార్

● 8 వ పేజీలో

ఆత్మకూరుతాలూకాలో అభివృద్ధికావలసిన చెరువులు

గవర్నరుకు తాలూకాకాంగ్రెస్‌సంఘ నివేదిక

ఆంధ్రగవర్నరు శ్రీ త్రివేది 11 వ తేదీ సోమశిల వచ్చిన సందర్భంలో ఆత్మకూరు తాలూకా కాంగ్రెస్ సంఘం, వారికి ఒక నివేదికను సమర్పించింది. తాలూకాలో అభివృద్ధి కావలసిన నీటి వనరులు, రహదారులు, వైద్య, విద్యావ్యక్తి అవసరాలను గూర్చి, శీఘ్రంగా వెంటనే యిప్పించవలసిందిగానూ ఆ నివేదికలో వివరించారు.

సోమశిల ప్రాజెక్టు

పెన్నానది, నెల్లూరుజిల్లాలో ప్రవేశించినది మొదలు, ఈమ తాలూకా మధ్యలో ప్రవహిస్తున్నా, దానివల్ల తాలూకాకేలాంటి ఉపయోగములేకుండా వున్నదని, అందువల్ల సోమశిలవద్ద డాము నిర్మించవలసిందిగా తాము ఆందోళన చేస్తున్నామని, వెంటనే డాము నిర్మించి సహాయపడవలసిందిగా నివేదికలో కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికయ్యే ఖర్చులకుగాను, అభివృద్ధి పన్నురూపంలో ఎకరము 1కి రు 250 వరకు యిచ్చుటకు రైతులుసిద్ధంగా వున్నారని గవర్నరుగారికి కాంగ్రెస్ కమిటీ హామీ యిచ్చింది.

చెరువులు

అనంతసాగరం చెరువు:- ఇది కృష్ణదేవ రాయల కాలంలో నిర్మింపబడింది. వర్షాధారమగుటచే, వర్షాలులేక పంటలకు నీరు వుండుటలేదు. కావున దీనికి పెన్ననుండి కాలువ త్రవ్వవలెను. చెరువు కూడా మరమ్మత్తు చేయవలెను.

ఆత్మకూరు:- ఇది రాయలకాలం నాటిదే, వరవకాలువ దుస్థితిలో వున్నందున చాలినంత నీరు చెరువుకు చేరడంలేదు. దీని మరమ్మత్తు చేయుటకు, అధికనీరు సరఫరాచేసి యీదగల్లి, వాకిలి చెరువులకు నీరుయిచ్చుటకు ఎస్టిమేట్లు తయారుచేయబడివున్నవి. వీటిని తక్షణం అమలు జరుపవలెను.

అనుమసముద్రం:- కలువకాలువపై పోలెరంకడబ్బు ఖర్చుపెట్టి మంచిస్థితిలో వుంచారు గాని, బీరాపేరులో అనకట్ట సరిగాలేనందున కాలువగుండా నీరు సరిగా రావడంలేదు. పెద్దిరెడ్డిపురంవద్ద వున్న ఒక్క అనకట్టను అభివృద్ధిచేసి, నాలుగుచెరువులకు నీరు పారించవచ్చునే స్కీము ఒకటి తయారుచేయబడింది. కాని తగినంతనీరు ఏటిలో వుండదనే కారణంతో ఆ స్కీము త్రోసివేయబడింది. ఈవిషయమై మద్రాసురాష్ట్ర ఇరిగేషన్ మంత్రిగారికి కూడా నివేదించబడింది. కాని యిప్పటివరకు ఏమీ జరగలేదు. వెంటనే విచారణ జరిపి యీ స్కీమును పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాము.


పొంగూరు చెరువులు:- రెండు చెరువులను కలిపి పెద్ద చెరువుగా నిర్మించే స్కీము తయారు చేయబడివుంది. తాలూకాలో పొంగూరు అత్యంత వెనుకబడిన ప్రాంతముగాన యీ స్కీమును వెంటనే అమలుజరపవలెను.

చిరమన:- కలువకాలువలేదు. జమ్మవరం చెరువు కలుజునీర్లు దీనికి మరలించే అవకాశమున్నది. రూ 20,000 లకన్నా ఎక్కువ ఖర్చు గాదు. ప్రభుత్వం యీ విషయమై విచారించవలెను.

రహదార్లు

నెల్లూరుపాలెం నుండి సోమశిల రోడ్డు, వంట

● 8 వ పేజీలో



జిల్లా, తాలూకాబోర్డులను పునరుద్ధరింపరాదు!

రాష్ట్రపంచాయితీల మహాసభలో ప్రతిపాదింపబడనున్న తీర్మానాలు

నెల్లూరు మహాసభకు ఆహ్వానసంఘం ఏర్పాట్లు

ఫిబ్రవరి 7,8 తేదీలలో నెల్లూరులో జరుగనున్న ఆంధ్ర రాష్ట్ర పంచాయితీ మహాసభ ఆహ్వానసంఘ కార్యవర్గసమావేశం 20 తేదీ నెల్లూరులో శ్రీ నరసింహశేఖర పద్మనారాయణగారి అధ్యక్షతన జరిగింది. వివిధ మండలముల పంచాయితీల తీర్మానములపై చర్చ జరిపి, మహాసభలో ప్రవేశపెట్టుటకు 30 చిత్తుతీర్మానములు తయారుచేయబడ్డాయి. వీటిలోని ముఖ్యాంశాలు:-

జిల్లా, తాలూకాబోర్డులను తిరిగా పునరుద్ధరింపరాదు; పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను తీసివేసి, వారిబదులు అధ్యక్షునికి లోబడి పనిచేయు జీతన కార్యదర్శులను నియమించాలి; బహిరంగ ఓటింగుపద్ధతిని తీసివేసి, రహస్య ఓటింగును ప్రవేశపెట్టాలి; పంచాయితీ లెక్కల ఆడిట్ కు ప్రత్యేకశాఖను లోకల్ బోర్డ్సు ఇన్స్పెక్టరుక్రింద ఏర్పాటుచేయవలెను; అదేవిధంగా ఎస్టిమేట్లు తయారుచేయుట, పనుల పర్యవేక్షణ చేయుటకు ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును, తాలూకాకొక ఓవర్సీరును నియమించవలెను; గ్రామపరిపాలన సౌష్టవంగా వుండుటకు వికేంద్రీకరణపద్ధతిని అవలంభించి పంచాయితీ పరిపాలనాధికారములలో తగు బాధ్యతలు అప్పజెప్పాలని, పంచాయితీపన్నుల వసూలు బాధ్యత గ్రామాధికార్లకివ్వాలని; పంచాయితీల తాలూకా, జిల్లాసంఘాలకు ఎక్కువ బాధ్యతలు కల్గజేసి, పంచాయితీల సమిష్టిబాధ్యతలపై ఫిర్కాకు ఒక హైస్కూలు, ఒక హాస్పిటలు, మాతాశిశు సంరక్షణకేంద్రము, వ్యవసాయ పారిశ్రామిక వస్తుప్రదర్శనశాల మున్నగు సంస్థలను నిర్వహించుటకు తగిన ప్రోత్సాహం కల్గజేయాలని; పంచాయితీ యాక్టు 71 సెక్షను ప్రకారం గ్రామములో వసూలుచేయు భూమి శిస్తులో 8 శతంకు, సీజీరేజుతో పాటు గ్రామాలలో ప్రభుత్వమువారు వసూలు చేయు అన్ని పన్నులలో నాల్గవవంతు పంచాయితీనిధులకు జమకట్టవలెననీ. ఇవీముఖ్యమైన తీర్మానాలు.

ఆహ్వానసంఘము మహాసభ ఏర్పాట్లు చురుగ్గా సాగిస్తున్నది. మహాసభ టౌనుహాల్లో జరుగుతుంది. ప్రతినిధులకు స్టోన్‌హౌస్‌పేట లోని రేబాల సుందరరామిరెడ్డి హైస్కూలులో బసలఏర్పాట్లు గావించబడ్డాయి. సర్ శ్రీ, మంత్రి తిమ్మారెడ్డిగారలు అధ్యక్ష, ప్రారంభకులుగా వుంటారు. ఆంధ్రా ప్రతిష్ఠాపక గోపాలరెడ్డిగారు ఆహ్వానింపబడ్డారు. పంచాయితీ రాజ్యనిర్మాణముపై ప్రసంగించవలసిందిగా ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారిని కోరియున్నారు. రాజమండ్రిలో వుండిన పంచాయితీల కార్యాలయం 15 తేదీ నుండి నెల్లూరులో సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకి భవనంలో పనిచేస్తున్నది. ప్రతినిధులు ఉత్తరప్రత్యుత్తరాలు నెల్లూరుకు జరుపవచ్చును. —మా. వి.

మన అభివృద్ధి

* కమ్యూనిటి ప్రాజెక్టులస్కీము అమలు జరిపిన మొదటిసంవత్సరము 144 అభివృద్ధి ప్రాంతాలలో, సుమారు 55,000 ఎకరాల ప్రదేశం వ్యవసాయానుకూలంగా చేయబడింది. 1,30,000 ఎకరాలు సాగుక్రిందకు తీసుకరాబడింది.
* గొట్టపుబావుల పథకం క్రింద 2,650 ప్రాథమిక బావులు నిర్మింపబడుతవి. ఇవి పూర్తి అయినవుడు క్రొత్తగా 8 లక్షల ఎకరాలలో అధికంగా పంట పండుతుంది. దీనివల్ల 1 లక్ష 60 వేల టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా వస్తాయి.
* 1952–53 లో కేంద్రప్రభుత్వానికి, కొన్ని రాష్ట్రప్రభుత్వాలకు ప్రింటింగు, స్టేషనరి కంట్రోలరు 20 లక్షల పెన్సిళ్లను సప్లయి చేశారు. వీటి ఖరీదు రూ 2,31,000 లు.
* 1953–54 లో అధికోత్పత్తి కార్యక్రమాలకు కేంద్ర బడ్జెట్లో 33 కోట్ల 66 లక్షలు కేటాయించబడింది. అంతకు ముందు సంవత్సరం 20 కోట్ల 6 లక్షలు ఖర్చుచేయబడింది.

రాయలసీమలో శిస్తు వసూళ్ళ వాయిదా

చిత్తూరుజిల్లా అంతటిలోను, అనంతపురం జిల్లాలోని 5 తాలూకాలలోను 1363 ఫసలీ భూమిశిస్తు వసూళ్లు వాయిదా వెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కాని 1361-62 సంవత్సరాల బకాయీలను వసూలుచేస్తారని తెలుస్తున్నది. సర్కారుజిల్లాలలో ఎక్కడెక్కడ శిస్తు వసూళ్ళు వాయిదా వెయ్యాలో నిర్ణయించే అధికారం ఆయాజిల్లాకలెక్టర్లకు విడిచిపెడతారని తెలుస్తున్నది. ఈ నిర్ణయంవలన చిత్తూరులో 16 లక్షలు, కడప, అనంతపురం జిల్లాలలో చెరి ఏడు లక్షలా శిస్తు ప్రస్తుతం వసూలుకాదు. ఇతరచోట్ల శిస్తువసూళ్లు రాయలసీమ జిల్లాలలో జనవరినుంచి, నెల్లూరుజిల్లాలో ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని తెలుస్తున్నది.



ఓటో
దిల్ బహార్
[రిజిస్టర్డు]
హృదయాల నాకర్షించుటలో రాణివంటిది
* * *
మరుల గొలుపుతూ — యెక్కువ కాలం ఉండి చాలదూరానికి తావుల విరజిమ్ముతూ అనేక హృదయాలను ఆకర్షించింది. ఇందులో స్పిరిటు కలవదు.
• • •
4 అణాల బిళ్లలు పంపిన శాంపిలు పంపబడును.

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082,
BOMBAY - 2.

జనాకర్షణీయమైన ఇతివృత్తంతో చక్కగా నిర్మించబడ్డ చిత్రం 'అంతా మనవాళ్లే'

ఏమిటీఅన్యాయం

“రచన - సంభాషణలు” కొండేపూడి

చిత్రసమీక్ష

— మల్లార్ —

లక్ష్మీనారాయణ అని ప్రకటించడాన్నిబట్టి చూస్తే కథ ఎవరిదీ అన్న ప్రశ్న ఉత్పన్నమైంది; 'అంతా మనవాళ్లే' చిత్రం చూడాక, అందుకే దర్శకుడు చాణక్యని “కథ వ్రాసిందెవరూ?” అనడిగాను. “కొంతమందియువకులు” అని సమాధానంచెప్పాడాయన.

చిత్రించూచిన తాకు ఇది “ఇబ్సెన్” ఇతివృత్తం అనిపించింది. ప్రొఫెసర్ రంగాగారు కూడా ఈ చిత్రాన్ని కాంప్లిమెంట్ చేస్తూ అభిన్న కవి 'ఇబ్సెన్' స్ఫూర్తికి వర్ణ్యాదని ఖచ్చితంగాచెప్పేరు. ఒక ఇంగ్లీషురచనని ఆధారంగా తీసుకొని 'అంతా మనవాళ్లే'ని చిత్రించిన వ్యక్తులు - రచయితలెవరని కూడా పోల్చలేకపోవడం ఘోరతప్పు. ఒకరి సొత్తుని తమ సొత్తుగా ప్రకటించుకోవడం-లీగల్ గానూ, మోరల్ గానూకూడా నొప్పు నేరం.

వాహినీవారు ఇబ్సెన్ రచించిన 'పిల్లర్స్ ఆఫ్ ది సొసైటీ' ఆధారంగా 'పెద్దమనుషులు' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ముందుగానే అందరికీ తెలుసు. అదే ఇతివృత్తాన్ని సారథీవారు ఎన్నుకొని దానికంటే ముందుగా విడుదలచెయ్యడంలో ఏమైనా 'నీతి' ఉందాఅని ప్రశ్నిస్తున్నాను. ఏమిటీ అన్యాయం అని అడుగుతున్నాను.

......కాని లక్షలుకాదు

అర్థం పర్థంలేని కాకమ్మకథల చిత్రాలు విడుదలవుతూండడం కారణంగా - తెలుగు ప్రేక్షకుడిలో విపరీతమైన అసంతృప్తి రేగుతోంది. సమాజంలోని ప్రజాసంస్థల్లో స్థానాల్ని ఆక్రమించుకొని కూర్చున్న పెద్దమనుషుల - గోముఖవ్యాఘ్రస్వరూపాల్ని బహిర్గతంచేసే ఇతివృత్తం ఇన్నాళ్లకి ఎన్నుకుని రావడం - ప్రేక్షకుడిలోని అసంతృప్తిని పోగొట్టింది. పెట్టుబడి, సెట్టింగ్సు, కాస్ట్యూమ్సు, స్టార్ కాస్టూ, పెక్కటక్క ఇన్ని లేని వద్దని - అడుగుపట్టుగల ఈ కథకే మూడవస్తున్నాడు. ప్రేక్షకుడికి కావలసింది సాంఘికపు విలువలున్న ఇతివృత్తం. అంతేకాని లక్షలుకాదు. ఈ సత్యాన్నే ఈ చిత్రం నిరూపించింది.

అందరూ మనవాళ్లే

అంతా - రత్తమ్మగారికి కావలసినవాళ్లే. దగ్గరవాళ్ళే. రామచంద్రప్రభుత్వో అనే చిదంబరం ఆమె మరిది. స్వార్థపరాయణుడు జగన్నాథం ఆమె మరిదికి అల్లుడు. దుష్టబుద్ధిగల శరాన్నిదలం ఆమెకు స్వయానా అన్న. అంతా మనవాళ్ళే. ఈ అందరూ కలిసి ఆమె గుండెల మీద నిప్పులకుంపటిపెట్టి పోతారు.

సంఘమూ, ఆసంఘంలోని ప్రజాసంస్థల్ని నైతికం చేసుకొని, పైకి పెద్దమనుషుల్లాగే కనిపిస్తూ - సంఘజీవనాన్ని నలిపి వాతావరణం విద్రోహశక్తుల పర్యవిన్నకూడా - రత్తమ్మ కుటుంబవిచ్ఛిత్తికి లోతించి - సంచితపు సెప్టెంబీచిత్రం.

క్లయిమాక్సుకి నడవదు

ఇందులోవచ్చే సన్నివేశాలన్నీ ప్రజాజీవితానికి సంబంధించినవే అవడంవల్ల ప్రేక్షకుడు సంబరపడకుండా వుండలేడు.

● కొరక 11 వ పేజీలో

బెజవాడ లక్ష్మీకాంతమ్మగారి నగలు తాను అపహరించినట్లు
★ కోర్టులో గజదొంగ రామరాఘవరెడ్డి అంగీకారం ★

తన గత జీవితాన్ని గూర్చి ప్రకటన

నెల్లూరు కోర్టులో జరిగిన విచారణ వివరం

18 తేది రాత్రి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారియింట్లో, గోపాలరెడ్డిగారి సతీమణి నగలు అపహరింపబడ్డ సందర్భంలో అరెస్టుగావింపబడ్డ తలమంచి రామరాఘవరెడ్డిపై 27 తేది నెల్లూరు అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటుకోర్టులో చార్జిషీటు పెట్టబడి, నలుగురుసాక్షులు విచారింపబడ్డారు.

లక్ష్మీకాంతమ్మగారి నగలు తాను అపహరించింది యదార్ధమేనని రామరాఘవరెడ్డి కోర్టులో అంగీకరిస్తూ ఒక ప్రకటనచేశాడు. జడ్జిమెంటుకు 30–1–54 తేదికి వాయిదా వేయబడివుంది.



తలమంచి రామరాఘవరెడ్డి

27 తేది సాయంత్రం 4 గంటలకు కేసు విచారణప్రారంభమైంది. ఫిర్యాది శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మ ప్రథమ ప్రాసిక్యూషన్ సాక్షిగా యీ క్రింది స్టేట్‌మెంటు యిచ్చింది. "మద్రాసునుండి వచ్చినప్పటినుండి రెండు సంవత్సరాలుగా నెల్లూరులో నా తండ్రి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారింటిలోనే కాపురముంటున్నాము. ఈ నెల 18 తేది రాత్రి నా నగలు అపహరించబడినవి. ఆ రాత్రి 9 గంటలకే నేను మిద్దెమీదహాలులో పడుకున్నాను. నా భర్త శ్రీ గోపాలరెడ్డిగారు గ్రామంలో లేరు. నాకు తోడుగా కనకమ్మ పడుకున్నది. 9 సంవత్సరముల వయస్సు, 3 సంవత్సరముల వయస్సుగల నా కుమార్తెలుకూడా నా వెంట పడుకున్నారు. కనకమ్మ నా తలవైపు పడుకున్నది. తలుపులన్నీ కనకమ్మ మూసి గడియవేసింది. లాంతరు వెలిగించి వుంచబడి వున్నది. తెల్లవారుజామున నేను నిద్రలో వుండగా నా చెయ్యిపై తాకినట్లు స్పర్శకలిగినది. కళ్లు తెరచాను. నాయెదుట ఒక మనిషి నిలుచునివున్నాడు. టార్చిలైటు వేశాడు. అతని నోటిలో కత్తెర ఒకటివుండినది. తెల్లటిచొక్కా తెల్లటిపంచ అడ్డుకట్టు పైకిఎగకట్టి వున్నాడు. నేను దొంగ అని భావించి భయపడి కళ్లుమూసి కొన్నాను. నా మెడలో బంగారు దండలు రెండు కత్తిరించబడినవి. కత్తిరించిన శబ్దం విని కళ్లుతెరిచాను. ఒకటి, మూడు సవర్లుగల సన్న గొలుసు చైను, దీనికి రింగు, కొక్కెమువున్నాయి. రెండవది పెద్ద చైనా గొలుసు. రెండుప్రక్కల రెండుకొండెలున్నాయి. ఒక ప్రక్క లక్ష్మి విగ్రహము, రెండవ ప్రక్క ఇంగ్లీషు అక్షరాలున్నవి. ఈ గొలుసుతూకం 4 సవర్లకుపైగా వుంటుంది. మంగళసూత్రంమాత్రం పరుపైన పడివుండినది. ఈ రెండు గొలుసులు కత్తిరించి తీసుకొని కొంచెంసేపు నిలబడి, తర్వాత నేను పడుకొనివున్నమంచముమీద ఎడమవైపున కూర్చున్నాడు. నడుమును తడిమిచూచాడు. నేను భయపడి నా చేతులనున్న 5 జతల గాజులుతీసి దొంగచేతికిచ్చాను. అందులో 3 జతల ఎనామిల్, ఒకజత లైట్ బ్లూ, మరొకజత లైట్ గ్రీన్, ఇంకొకజత ఆరంజి రంగుగలవి. మిగిలిన రెండుజతలు సన్న పూజలుగల సాదా గాజులు. ఒక్కొక గాజుతూకం ఒకసవర వుంటుంది. అప్పటికీ దొంగ మంచంమీదనుండి లేవలేదు. దొంగపీడ విరగడచేసుకునేందుకు 'హా తెమయ్యా' అని అరచాను. ఇంతలో నాతలవైపు పడుకొనిన కనకమ్మ మెలకువకలిగి నా ప్రక్కన మనిషి వుండడంచూచి 'ఎవరామనిషి' అని బిగ్గరగా అరచింది. తర్వాత కనకమ్మ, నేను కలసి 'దొంగ' అని కేకలేశాం. దొంగ వెంటనే ఉత్తరదిక్కుగా వున్న గత్తి మిద్దెదిగి పారిపోయాడు. మా కేకవిని క్రిందపండుకొనివున్న నాతండ్రి, కొందరు పనివాండ్లు మిద్దెపైకి వచ్చారు. దొంగవున్నాడేమోనని మిద్దెగాలించి చూచారు. నాతండ్రితోను, కనకమ్మతోను, నగలపహరించిన విషయం చెప్పాను. 19 తేది ఉదయం పోలీసులువచ్చి నన్ను విచారించారు. జరిగినవిషయం వారితో చెప్పాను. దొంగ గుర్తులు పోలీసువారికి చెప్పాను. గుమాస్తాచేత కంప్లెయింట్ వ్రాయించి పోలీసువారికిచ్చాను. తర్వాత పోలీసువారు నన్ను సబ్ జైలుకు తీసుకొనివెళ్లారు. అచ్చట పదిమందిని నిలబెట్టి సబ్ మేజస్ట్రేటుసమక్షంలో దొంగను గుర్తించమని అడిగారు. నేను దొంగ రామరాఘవరెడ్డిని గుర్తించాను." కోర్టులో కత్తెర, టార్చిలైటు, దొంగగుడ్డలు లక్ష్మీకాంతమ్మ గుర్తింపుచేసింది.

ముద్దాయి రామరాఘవరెడ్డి స్వయంగా లక్ష్మీకాంతమ్మను క్రాస్ ఎగ్జామిన్ చేశాడు. కొన్నిటిలో "అమ్మగారూ, కట్టుకున్న గుడ్డలు యివేనా? లేక ఇలాంటిగుడ్డలేనా? అని ప్రశ్నిస్తే లక్ష్మీకాంతమ్మ ఈలాంటి గుడ్డలేనని జవాబిచ్చింది. రెండవ ప్రశ్నలో "20 తేది పోలీసు డిప్యూటీ. యస్. పి. నన్ను మీ యింటికొచ్చిన తీసుకొనివచ్చి మీకు చూపించారు కదా? అని అడిగితే లేదని లక్ష్మీకాంతమ్మ జవాబు చెప్పింది.

తర్వాత, చోరీ జరిగిన సమయములో లక్ష్మీకాంతమ్మ ప్రక్కన పడుకొనివుండిన బేగ కనకమ్మగారు రెండవ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించబడింది. కనకమ్మ జరిగిన కథనంతా చెప్పి, లాంతరు వెలుతురులో దొంగను గుర్తించానని, కోర్టులో వుండే రామరాఘవరెడ్డే అతనని గుర్తుపట్టింది. అతని గుడ్డలనుకూడా గుర్తుపట్టింది. ఈమెనుకూడా రామరాఘవరెడ్డి క్రాస్ చేశాడు.

● తరువాయి 12 వ పేజీలో

పల్లెటూళ్లు ★★★

కోవూరు పంచాయితీబోర్డు

రోడ్డువేసి శాంక్షనడిగిన ప్రెసిడెంటు విజయవాడ తీర్మాన సంబరంలో పబ్లిక్ దారిమూయుటకు అంగీకరించినసభ్యులు

పంచాయితీ అనుమతి లేకుండా తన అనుయాయులచేత మూడుమూసాలబాట వేయించుకొన్నరోడ్డుకు 4 తేది మరికొన్నిరోడ్లతో కలిపి శాంక్షనుకు ప్రతిపాదించాడు. కాని సభ్యులు దాన్ని తిరస్కరించారు. దిక్కుతోచని ప్రెసిడెంటు వెంటనే మీటింగును వాయిదావేసి వెళ్లాడు. పాలకైన సభ్యులు ప్రెసిడెంటు చర్యను నిరసిస్తూ, ఎస్టిమేట్లను నిరాకరిస్తూ తీర్మానించి, మినిట్ బుక్‌లో నోటువ్రాసి సంతకాలుపెట్టి పోయారు. 16 తేది స్పెషల్ మీటింగులోకూడా 5 మంది వ్యతిరేకంగా 4 గురు అనుకూలంగా ఓటువేశారు. కాని తన కాస్టింగ్ ఓటుతో ప్రెసిడెంటు పాసైనదని ప్రకటించాడు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుమాత్రం దాని నంగీకరించలేదు. కాని 12 మందిలో 7 మంది సభ్యులు ఎస్టిమేట్లను వ్యతిరేకిస్తూ పై అధికార్లకు వ్రాతమూలకంగా తెలియజేశారు.

ఇది యిట్లావుంటే, పంచాయితీబోర్డుకు సంబంధించిన పబ్లిక్ దారిని మూసివేసి తన బంధువైన [illegible] యిచ్చివేశాడు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వ్యతిరేకించినా ప్రెసిడెంటు పట్టుదలతో దారికడ్డంగా గోడపెట్టడం కూడా జరిగిపోయింది.

ఈ విధంగా అనేకవిషయాలు ప్రెసిడెంటు తనకిష్టంవచ్చినట్లు స్వలాభాపేక్షతో నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడు. పై అధికార్లు వెంటనే తగిన విచారణజరిపి పబ్లిక్ సంస్థలను సంరక్షించడం ఏమిటో అతనికి తెలియజెప్పవలసివుంటుంది.

ఈ సందర్భంలో ఒక్క ప్రశ్న: పబ్లిక్ దారి మూసివేయడానికి సభ్యులు ముందు ఎట్లా అంగీకరించారు? విజయవాడ రాజధాని తీర్మాన సంబరంలో యీ అభ్యాయం తెలియలేదు కాబోలు.

— కోవూరు పౌరుడు.

* * *

వెంకటగిరి వార్తలు

అన్నిదానాలలోకి అన్నదానం ఎన్నతగిందన్నారు. భూతతృప్తికి మించిన శ్రేష్ఠమైన కార్యం యీగడ్డుకాలాలలో జరగటుండదు. స్థానిక రామభక్తసమాజం 15 తేది మూడువేల మంది పేదలకు సంతృప్తిగా భోజనంపెట్టి చరితార్థులయ్యారు. కూడూరు వైశ్య వ్యాపారి శ్రీ పీసుగ వెంకటసర్వారెడ్డి, కూడూరు డాక్టరు రామచంద్రరావుగారలుకూడా యీ సత్కార్యంలో పాల్గొని, సమాజ సత్కారాన్ని పొందారు. సర్వారెడ్డిగారు స్వయముగా యీ అన్నదానానికి ఒక బస్తా బియ్యం యిచ్చారట. సమాజ అధిపతి సీతారామయ్యగారి పందిళ్లలో కార్యక్రమం జరిగింది.

* * *

16 తేది స్థానిక కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. [illegible] గారు వ్యక్తిపన్ను అధికంగా విధించడాన్ని విమర్శించారు. పోలీసు యిబ్బందులను

● తరువాయి 6 వ పేజీలో

నెల్లూరులో రివిన్యూమంత్రి

పున్నేపల్లికాల్వ విషయమై రాయబారం

తిక్కవరం చెరువునుగూర్చి శాసనసభ్యుని నివేదిక

రివిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు సతీసమేతంగా 25 తేది రాత్రి మద్రాసు నుండి నెల్లూరువచ్చారు. మరునాడు ఉదయం ఆరుగంటలకే బయలుదేరిపోయారు. నెల్లూరులో వారికి అధికార కార్యక్రమమేమీలేదు.

25 తేది మంత్రిగారు నెల్లూరుకు వచ్చిన తర్వాత పున్నేపల్లి, తలమూరు కాల్వ విషయమై శ్రీ గుజ్జల పూడి వెంకటసుబ్బారాయుడు ప్రభృతులు వారిని కలుసుకొని, జమీందారుకేసిన అడ్డకట్టను తక్షణం తీసి వేయించాలని, లేనియెడల 3 వేల ఎకరాలలో పంటపోతుందని విన్నవించారు. కలెక్టరు దీని విషయమై నివేదిక పంపితే, వెంటనే తాను రైతులకు సహాయంచేయగలనని మంత్రిగారు చెప్పారు. దగ్గరవున్న కలెక్టరు దశరధరామాగారు కూడా నివేదిక పంపగలనని చెప్పారు.

కూడూరు శాసనసభ్యుడు శ్రీ నెల్లేటి గోపాలకృష్ణా రెడ్డిగారుకూడా తిక్కవరము, కొడిరెడ్డిగుంట చెరువుల విషయమై ఒక నివేదిక నిచ్చారు. నివేదిక సారాంశం: తిక్కవరంలో వుండు రెండు చెరువులకు కరకట్ట, తూములు సరిగా లేనందున గత సంవత్సరం నీరు సరిగా నిలవలేదు. వీటి రెంటి ఆయకట్టు 430 ఎకరాలు. గత సంవత్సరం 260 ఎకరాలు మొదటిపంట, 120 ఎకరాలు రెండవపంటవేశారు. చెరువుపై నమ్మకముంటే యిది తక్కువేమికాదు. కాని రైతులు కష్టపడి గా పంటలకు పుష్కలమైనందునుండి కాల్వ త్రవ్వకొని నీరు పారించుకోలేక్క పండినవి. రైతులు యీ కృషికి పూనుకోకుంటే అవి ఎండిపోయివుండేవి. ప్రభుత్వం తక్షణజరూరు ప్రకటనక్రింద ఈ గ్రాంటు కొంత విరాళాన్ని ప్రభుత్వం చేసివుంటే కనీసం 20 వేల రూపాయలైనా లాభమువుండేది. రివిన్యూ మంత్రిగారు దీనంతటిలో యీ కొలువను పరిశీలించి, రైతుల విజ్ఞప్తిని నెరవేర్చాలని రైతులు కోరుతున్నారు. కావున గత సంవత్సరం యీ భూములకు పూర్తి శిస్తు రద్దు చేయవలసిందిగా కోరుతున్నాము.

— యా. వి.

జమీన్‌రైతు

29—1—1954 :: శుక్రవారం

శ్రీ విజయ పుష్య బహుళ దశమి

కళ్యాణి కాంగ్రెస్

కళ్యాణిలో జరిగిన 59 వ కాంగ్రెస్ మహాసభలో అంతర్జాతీయ విషయాల ప్రాముఖ్యం మొహించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఉపన్యాసంగూడా ఎక్కువభాగం విదేశాంగ విధానంతో నరిపోయింది.

దేశం యుద్ధముఖంలో వున్నదా అన్న వాతావరణంలో వున్న నేడు, విదేశీ సమస్యలు ప్రాముఖ్యం వహించడం సహజం. ప్రథమంగా జరిగిన ఇండియన్ రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భంలో వివిధ దేశనాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాలు చూస్తే, మన విదేశాంగవిధానం ప్రపంచశాంతికి ఎంత దోహదకరంగావుందో, శాంతికాముక దేశాలు మన దేశంపై ఎంతటి ఆశలు పెట్టుకొనివున్నవో విశదమౌతుంది. కొరియాలో మన ఆశయం నెరవేరకపోయినా, యుద్ధ నివారణకు భారతదేశం ఎంత త్యాగాలకైనా వెనుకాడదని ప్రపంచం అర్థంచేసుకొనివుంటుంది.

దేశానికి ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ సంస్థ, ముక్తకంఠంతో అమెరికా ధర్యను నిరసించడం—తన పొరబాటును తెలుసుకొనుటకు అమెరికాకు ఒక అవకాశం కలుగజేస్తుంది. ప్రజాస్వామ్యంలో, స్వతంత్రప్రియత్వంలో ఇండియా — అమెరికాల మధ్య ఎంతో సామ్యత వున్నదన్న ఐసెన్‌హోవర్, ఇంగితజ్ఞానాన్ని అభిలషించి, ఆసియాశాంతిని అపేక్షించి పాకిస్థానుకు మిలిటరీ సహాయాన్ని చేస్తాడో లేక విరమించుకుంటాడో చూడవలసివుంది. ఇతర దేశాలమీద ఆధారపడకుండా మన దేశాన్ని రక్షించుకోవాలని కళ్యాణికాంగ్రెస్ ప్రజలను హెచ్చరించింది.

కాని దేశీయ సమస్యల విషయంలో నూతన కార్యక్రమం లేదు, సందేశం లేదు. ప్రభుత్వవిధానాలను సమర్థించడం మినహా మరేమి చేయలేకపోవడం విచారకరం.

భాషారాష్ట్ర కమిషన్‌కు సంబంధించి, సరిహద్దు తగాదాల విషయం కమిషన్ పట్టించుకోదని కాంగ్రెస్ అధ్యక్షుడు స్పష్టంచేశాడు. భాషారాష్ట్రాల సమస్యనుమాత్రం పరిష్కరించగలమని ప్రకటించడం ముదావహం.

విదేశాంగ విధానంవరకు కళ్యాణి కాంగ్రెస్ యిచ్చిన సందేశం, పిలుపు ప్రతిఒక్కరూ సమర్థించతగింది. సంస్థ పునర్నిర్మాణం, మంత్రివర్గాలు - కాంగ్రెస్ సంఘాల మధ్య వుండవలసిన సంబంధాలు, భూసమస్య వగైరా అనేకవిషయాలలో కళ్యాణికాంగ్రెస్ నిర్దుష్టమైన విధానాన్ని చూపకపోవడం కొరతగా భావిస్తున్నాము.

పల్లెటూళ్లు

5 వ పేజీ తరువాయి

విహరించారు. పంచాయితీ సొమ్ము 6522-6-0 దుర్వినియోగంచేసిన మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుపై ప్రభుత్వం ఎలాంటి చర్య జరుపకపోవడాన్ని తూర్పారబట్టారు.

* * *

ఈదగాలి అక్రమం

ఈదగాలి బీదరైతు గువ్వాల వెంకటరమణారెడ్డికి సంబంధించి పైరు కోసివుండగా, కాపలివున్న వానినికొట్టి, 50 మంది పూడిపర్తి హరిజనులు సుమారు 10 రూపాయల కట్లపవలు ఎత్తుకొనిపోయారట. ఈ విషయం పోలీసుకు రిపోర్టు చేయబడివుందట.

ఇలాంటి అక్రమాలను ప్రభుత్వం కఠినంగా అణచవలసి వుంటుంది.

* * *

వరిగొండ పంచాయితీ

తాలూకాలోని పెద్దపంచాయితీమాది. రూ 18000 లు శిస్తు రూపంలో చెల్లిస్తాము గ్రామంమీద. కాని గ్రామం సౌకర్యాల విషయంలో రెంటిలో వెనుకబడివుంది. కానుచేయడం, మరొకర్ని రానివ్వడం మా ప్రెసిడెంటు. పాఠశాలకు బిల్డింగు కట్టించమన్నా, వీధులూడ్చించమన్నా, దీపాలుపెట్టించమన్నా, జబ్బులవుకున్నా పోలీసు — వ్యరిమధ్యలో పడిపోయి ప్రమాదకర స్థితిలో వున్న తంతెనపైనా కాలుపెట్టించమంటే, యీ పంచాయితీ వుండిఎందుకు? కంట్రాక్టు వ్యాపారంలో నిమగ్నుడైయుండే ప్రెసిడెంటుకు తీరికలేకుంటే, ఆ బాధ్యతలు మరొకరికప్పగిస్తే సంతోషిస్తాము. పంచాయితీ ఆఫీసరుగారూ! మీరైనా కాస్త హెచ్చరించండిసార్!

—అభివృద్ధినికోరే యువకుడు

* * *

రాపూరుతాలూకా పంచాయితీ ప్రెసిడెంట్లు

సైదాపురం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ గూడూరు సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన 20 తేదీ తాలూకా పంచాయితీ అధ్యక్షుల సమావేశం జరిగింది. డిప్యూటీ పంచాయితీ ఆఫీసరుగారు హాజరయ్యారు. తాలూకా పంచాయితీయూనియనుకు శ్రీ గూడూరు సుబ్బారెడ్డిగారిని అధ్యక్షులుగా యేలూరు ఈశ్వరయ్యనాయుడుగారిని ఉపాధ్యక్షులుగా, గంగిశెట్టి వెంకటరత్నంగారిని కార్యదర్శిగా, గోవూరు బాల కోదండరామిరెడ్డిగారిని సంయుక్త కార్యదర్శిగా, గోవూరు యానాదయ్య, కలిమి రామలింగయ్య, వెంకటసుబ్బ, వువ్వాడ నారాయణ, పీకపల్లి సుబ్బారెడ్డిగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యవర్గ ప్రథమ సమావేశం జరుగుతుంది. —గునుపాటి రాజగోపాల్.

విశాఖ శ్రీకాకుళం జిల్లాలు

(మొదటిపేజీతరువాయి)

ఆశ్చర్యపోవడంలో అసహజత్వం వుండదేమో!

ఆంధ్రప్రభుత్వం ధైర్యంగా ముందుకు పొగలేకుండా వున్నదనడానికి నిదర్శనం ఇటీవల కోటాకోటిగా నిర్మాణమౌతున్న ఉపసంఘాలను చూస్తే విశదమవుతుంది. మద్యనిషేధానికి, ఋణభార విచారణకు, బంజరు భూముల విచారణకు, తిరుపతి యూనివర్సిటీ నిర్మాణానికి... సబ్‌కమిటీలు యేర్పాటు చేయబడ్డాయి. ఇక ప్రాథమిక విద్యావిధాన పరిశీలనకు, రాజకీయ బాధితులవిషయం ఆలోచించుటకు ... ఉపసంఘాలు నియమింపబడవచ్చు. ఈ విధముగా ప్రభుత్వం వున్న కాలమంతా ఉపసంఘాలతో గడుపుతున్నది. కార్యాచరణకు గడంగేవరకు ప్రొద్దుజారిపోతుంది. కర్వైకవాయిదేసేశారు - మనం ఇడిగేదిలేదు. కౌలుదారీ సమస్య, ఇనాందారీ సమస్య, మున్నగు అనేకం సత్వరం పరిష్కరించవలసియున్నది. ప్రభుత్వం వీటిపట్ల దృష్టి సారించకుండా, ఏ మంత్రికి తోచినట్లు ఆ మంత్రి అభిప్రాయాలు వెలిబుచ్చడం ఉచితంగాదు. శాసనసభ మరుసమావేశంలోనైనా రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పూనుకొని, భావిలో కాంగ్రెసుకు రాష్ట్రంలో స్థానం కల్పించమని కోరుతున్నాము.

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభ

ఫిబ్రవరి 7, 8, తేదులలో నెల్లూరు పురమందిరమున జరుగును.

అధ్యక్షులు :

కొంటి రామమూర్తి పంతులు ఐ.సి.యస్.

ప్రారంభకులు : స్థానిక పరిపాలనామంత్రి **తిమ్మారెడ్డిగారు,**

ఆహ్వానసంఘాధ్యక్షులు: కోఆపరేటివ్‌విజ్ఞాన **నరసింహదేవర సత్యనారాయణగారు**

అన్ని పంచాయతీలనుండి ప్రతినిధులు విచ్చేసి గ్రామ సౌభాగ్యాలనుగూర్చి సాకల్యంగా చర్చించి నవ్యాంధ్ర నిర్మాణానికి తగిన సూచనలిచ్చుట కాహ్వానించుచున్నాము

— మేనకూరు గోపాలకృష్ణారెడ్డి కార్యదర్శి.

యం. యన్. రాయ్ అస్తమయం

లెనిన్ సహచరుడున్నూ, చైనా అధినేత మావోసేటుంగుకంటే ముందు ప్రపంచకమ్యూనిస్టు పార్టీలో పనిచేసినవాడున్నూ, ఇటీవలి రోజులలో కమ్యూనిస్టు వ్యతిరేకిగా ప్రత్యేకపార్టీని స్థాపించి నడిపిన శ్రీ యం. ఎన్. రాయ్ అస్వస్థులుగా వుండి 25 తేదీరాత్రి డెహ్రాడూన్‌లో అస్తమించారని తెల్పుటకు విచారిస్తున్నాము.

సావిత్రి మానసష్టందావా హైకోర్టుచే శిక్ష నిలుపుదల

రూపవాణిపై మిస్. సావిత్రి, వెంకట్రామ చౌదరి తెచ్చినదావాల్లో గా. శ్రీ 8 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ మాధవరెడ్డిగారు తీర్పు నిచ్చూ 15-1-54 న, ముద్దాయిని దోషులుగా నిర్ణయించి మొత్తం రు 400 లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించేందుకు ముద్దాయిలు 22-1-54 తేదీవరకు వాయిదా తీసుకుని హైకోర్టులో అప్పీలుచేసేరు.

హైకోర్టు జస్టిస్ శ్రీ బషీర్ అహమద్ గారు 22 తేదీన రూపవాణివారి అప్పీలును అడ్మిట్ చేసుకుంటూ క్రిందికోర్టువారికి శిక్షను నిలుపుదలచేస్తూ ఆర్డర్ పాస్ చేశారు.

పంచాంగం

దేశస్థితి

28-1-54 తేది మొ|| 27-3-54 తేదివరకు కన్యగ్రహ గురుసస్తమంచు కళపంచరించుటవలన తేరమున అరిష్ట, దుర్భిక్షం, భరణం, వ్యాప్తి, ప్రజలకు యీతిబాధలు కలుగును.

జనవరి తిథులు

30 శని	ఏకాదశి	రా.	11.37	గంటలవరకు
	జ్యేష్ఠ	రా.	1 .23	,,
31 ఆది	ద్వాదశి	రా.	11.56	,,
	మూల	రా.	2 .12	,,

ఫిబ్రవరి తిథులు

1 సోమ	త్రయోదశి	రా.	11.47	,,
	పూర్వాషాఢ	రా.	2 .37	,,
2 మంగళ	చతుర్దశి	రా.	11. 3	,,
	ఉత్తరాషాఢ	రా.	2 .26	,,
3 బుధ ●	అమావాస్య	రా.	9 .53	,,
	శ్రవణం	రా.	1 .55	,,
4 గురు	శుద్ధపాడ్యమి	రా.	8 .24	,,
	ధనిష్ఠ	రా.	12.57	,,
5 శుక్ర	విదియ	సా.	6. 34	,,
	శతభిషం	రా.	11.44	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

In the Court of District Munsiff, Visakhapatnam.

Small Cause Suit No. 1101 of 1953

Ameerjan .... ---Plaintiff

L. D. Michael, Sub-officer, Madras Fire Service M.E.S. Municipal office, residing at Kurnool ---Defendant

Whereas the above named Plaintiff Ameerjan has insituted a suit against you for Rs. 103-10-0 and costs you are hereby summoned to appear in this court on the 15-2-54 at 10 a. m. to answar the claim;

In default of your appearance on the day the suit will be heard and determined in your absence.

--P. RAMA RAO,
Advocate for Plaintiff.

విజయవాడ సబు కోర్టులో

S. C. 409 of 52. E. P. 98 of 53.

గుళ్ళపల్లి నాగయ్య ... —వాది.

(1) అరవపల్లి శేషగిరాయశర్మ (2) కోసూరు కనకయ్య అనే వరకిందారావు —ప్రతివాదు.

యీ నెంబరులో 2-వ ప్రతివాది గా|| యీ దిగువ పెద్యూలు ఆస్తిని పై నెంబరు డిక్రీ క్రింద 20-2-54 తేది వేలము వేయబడును.

కృష్ణా డి. విజయవాడ సబు రి. యిలాకా దొనకొండ గ్రామములోని స్థిరాస్తి వివరం:- R, S. నెం 161/1 రు యకరం 1-50 ట్లుకు హద్దులు: [తూ] కోసూరు వెంకటేశ్వరరావుగారిభూమి [ద] సర్కారు జనరల్ రోడ్డు [ప] శ్రీ కృష్ణా ఇండస్ట్రియల్ ఇంజనీరింగు కంపెనీ, అక్కినేని రామబ్రహ్మంగార్లభూమి [ఉ] రాచమళ్ల కోటాయ భూమి. యీ హద్దులమధ్య యక 1-50 ట్లు మెరక భూమిన్నీ యిందులో చేరికసహా. సర్కారుపాట రు 8000/- లు.

—అన్నె రామకోటయ్య—వాదిఅడ్వకేట్.

కావలి డి|| ము|| కోర్టులో

అసలు నెం 244 / 1952 రు.

గాదంశెట్టి రామసుబ్రహ్మణ్యం —వాది.

పి. యస్. కృష్ణయ్యర్ —ప్రతివాది అమవారికి,

యీ నెంబరున ప్రతివాది తాలూకు చరాస్తి వేలంవరకు విక్రయించమని వాది కోరినందున ప్రతివాదికిగల అభ్యంతరములను 6-2-1954 తేదిన పగలు 11 గం||కు పై కోర్టులో తెల్పుకోవలెను.

—శ్రీరామగిరి రామమూర్తి—వాదివకీలు.

నెల్లూరు ముచ్చట్లు

• విమర్శకుడు •

జిల్లాబోర్డు అధికారి

జిల్లాకలెక్టరు అన్న బెజవాడ రామచంద్రారెడ్డి గారిని 1వ తేదీనుండి నెల్లూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటుకు పెర్సనల్ అసిస్టెంటుగా నియమించిరి. ఇక్కడున్న అధికారిని శ్రీకాకుళం పంపించారు.

రెడ్డిగారిది పెత్తని హృదయం. ఎవరికీ చెడుపుచేయలేదు బోర్డు అధికారులు పరిశుద్ధతతో, సంస్కరించడంలో ముందడుగు వేయగలరని ఆశిస్తుంటుందని మా హెచ్చరిక.

• • •

సెంట్రల్ బ్యాంకు సెక్రటరి

నెల్లూరు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సెక్రెటరీగావుండిన వరదాచారిగారి పదవీ విరమణ 26 తేది జరిగింది. వారి స్థానంలో గూడూరు వాస్తవ్యులున్నూ, స్వర్గీయ పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డిగారి మేనల్లుడున్నూ, సజ్జనులున్నూ అయిన చంద్రశేఖరరెడ్డి రామకృష్ణారెడ్డిగారు నియమించబడినారు.

వరదాచారిగారు ఒడిదుడుకులులేకుండా రథాన్ని మెల్లిగా నడిపినారు. రామకృష్ణారెడ్డిగారు యువకుడు, విద్యాధికుడు, సమర్థుడు. బ్యాంకును అభ్యుదయమార్గంగాను, మారిన పోకడల తోను నిర్వహించుగాకయని ఆశించుచున్నాము.

• • •

నాటకాలు

వరవిక్రయం:— 23 రాత్రి పురమందిరాన వరవిక్రయం ప్రదర్శించారు. ముఖ్యపాత్రలు హరికథ కాలక్షేప గ్రేసర సాంబమూర్తి అయ్యవారలు, చెన్నూరు, ఈదరశర్మ, డాక్టరు పాపయ్య, నెల్లూరు సీతమ్మ, వాళ్లకల్లి పాల్గొన్నారు. నాటకం మొత్తంమీద రక్తికట్టింది.

రిమార్కు:— అత్యావార్ల గారి సంగీతం నాటకం ఘట్టందాటి సంగీతకచ్చేరి వరకు సాగింది. చెన్నూరువారిలో 'వి' విటమిన్సుచేరితే బాగుండును. ఈదరశర్మ కొంత అతిగావుండినా ఔచిత్యం చెడలేదు. తనమూలలో తక్కెక్కల చూపిన పింహాపురి సోదరీమణులు ప్రోత్సహించ తగినవారేగదా! స్థానిక దురభిమానం తీసికేస్తే నాటకం మొత్తంమీద బాగున్నది.

• • •

ఆంధ్రసభ ఎన్నికలు

క్రొత్త ఎన్నికల్లో అధ్యక్షులుగా వృద్ధు స్వభావి రేబాల దశరథరామిరెడ్డిగారిని, ఉపాధ్యక్షులుగా దువ్వూరి సాహిత్యస్థానశర్మ, వరుర్వేదుల రామచంద్రయ్య, బంకా లక్ష్మీనారాయణ, బేబూతుల రామకృష్ణయ్య గారలను, కార్యదర్శులు యం. ఏ. రామమూర్తి దుర్గా, కామరాజుగడ్డ గారలను, సహాయ కార్యదర్శిగా ఉపాధ్యాయ రామారావు గారిని, కండక్టరుగా మోచర్ల మధుసూదన, కోశాధికారిగా కోట శ్రీనివాసరావు గారిని యెన్నుకొనిరి.

• • •

ఆంధ్రసభ యాజమాన్యమున 19 తేది నర మాణిక్యాలనిమిత్తంపార్వ్వ శ్రీ విస్సా అప్పారావుగారు బహు చక్కని ఉపన్యాసమొసగిరి. అది విద్యార్థులకు అత్యంత ఉపయోగకరంగాను, విద్యార్థులకు తెలుసుకోదగినదిగానుపుండి నేటి ఆటంబాంబుల భయానక దృశ్యాలతోగాక మానవ నాగరిక రహస్యాలనుకూడ బోధించింది.

• • •

మునిసిపాలిటి

త్రికాలేజి (6) తేది) ఆంధ్ర గవర్నరుగారు మన మునిసిపాలిటీనిమిత్తం నెల్లూరులో కాక గుంటూరులోకూడ ప్రశంసించడం మనం గర్వించదగినవిషయం. ఇటీవలరోడ్లు, లైటింగు, శానిటేషన్ వగైరా అన్ని విషయాల్లోనూ ఎంతో అభివృద్ధికనబరచింది. క్రొత్త ప్రాంతములలో, లైటురోడ్లకు శూన్యసగుడా కొరాయిలు చేస్తున్నది.

కక్షల రాజకీయ వాదావివాదములు తగ్గించుకొన్నందువల్లే ఎ. సి. రెడ్డి మునిసిపాలిటీ వ్యవహారాల్లో కొంత శ్రద్ధవహించుకున్నాడనే వాదానికి యీ అభివృద్ధి నిదర్శనం.

• • •

స్వాతంత్ర్య విద్యావనం:— 1947 స్వతంత్రోత్సవ చిహ్నంగా ప్రారభించబడిన యీ విద్యావనం గ్రిహాలలు తక్కువైనా కొంతకాలం నిర్మించినా యిప్పుడు కొద్ది కొద్దిగా కోల్కొంటున్నది. దీనిచుట్టూ ప్రహారీగోడ కట్టడం సంతోషమే. కాని దీనిలోపల చుట్టిపోని విజ్ఞుదయకపోతే స్వతంత్ర విద్యావనానికి బదులు స్వతంత్ర కాపారం, స్వతంత్ర పాయఖానా అవుతుంది. దీన్ని విజ్ఞుదేయడానికి కేవలం నేలకావలసింది నిజమే. కాని ఎ. సి. రెడ్డివంటి కార్యదక్షుడు పూనుకుంటే నెల్లూరు టవున్లోని పెద్దలండ్లు, లారీలు, రెండు రోజులు ఉచితంగా సేవచేసినవుంటే యిది యెంతపాటిది!

• • •

ఆనకట్ట రహదారి

నెల్లూరు ఆనకట్ట వద్ద రాకపోకలుజాస్తి అయినందున నిరంతరం పోలీసు కానిస్టేబులుండి రహదారిని నియమానుబద్ధము చేయడం అత్యవసరం. అయితే కానిస్టేబులు చేపచెట్టుక్రింద కూర్చుంటేలాభంలేదు!

• • •

త్యాగరాజోత్సవాలు

మూలపేటలో సంగీతోపాధ్యాయినియం. మాచమ్మగారి గృహమున 24 తేది ఉత్సవం చక్కగా జరుపబడినది. మాచమ్మగారి గాత్రము, రామయ్యగారి నాగస్వరం, గుప్త శిష్యబృందం పాట, హరికథా కాలక్షేపము మున్నగు కార్యక్రమములు చక్కగా నిర్వర్తించ బడినవి.

• • •

నెల్లూరు ఉమెటూర్సువారు 24 తేది పంచమి నుండి త్రయాహ్నిక దీక్షతో త్యాగరాజ స్మరణోత్సవాలు శిఖరంవారివీధిలో గౌరీనాథశర్మ గారియింట వైభవముగా జరిపిరి. వైజెపి, వందగిరి రామచంద్రరావు, వై. రామమూర్తి, దత్తాత్రేయశర్మ, శ్రీమతి లలిత మున్నగువారు తమ గానామృతవార్ధిలో శ్రోతలను వోలలాడించిరి. బేలుపూతల లక్ష్మీనారాయణ గారు త్యాగబ్రహ్మ జీవితచరిత్రను హరికథరూపముగ చెప్పిరి. దుర్గా శర్మ గాయకూడ ఆశీర్వదించిరి.

• • •

బి. మృత్యుంజయులుగారింట 24 తేది సా. త్యాగరాజమహోత్సవం జరిగింది. సంగీత విద్యాన్ యీపాం రామకృష్ణయ్య, వైద్యనాథం దంపతులు పాల్గొన్నారు. అతిథులకు క్రీడణ, జిహ్వాద్రియాలు రెండూ మధుర రుచినందు కించినవి.

సబ్ జడ్జిలు శ్రీ మోహనరావు, శ్రీరామమూర్తి దంపతులు, జిల్లా మున్సబ్ శ్రీ నారాయణస్వామిరాజుగారు మున్నగు పెద్దలు మహోత్సవంలో పాల్గొని విజయవంతమొనర్చిరి.

యిట్లే మరికొన్నిచోట్లకూడ టవున్లో త్యాగరాజ మహోత్సవాలు జయప్రదముగ జరిగినవి.

జమీన్దారీ అడవుల్లో మేకలు మేపుకొనుట

మేకలను, అనాదిగా జమీన్దారీ అడవుల్లో మేపుకొను ఆచారముండ్డు ఇటీవల జమీన్దారీలను ప్రభుత్వం స్వాధీనపెట్టుకున్నతర్వాత అనాదిగా మేపుకుంటున్న మేకలు మేయకూడదని ఆటంకపరచారు. దీనినిగూర్చి అనేక విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపినది. వెంకటగిరినుండికూడ ప్రభుత్వానికి నివేదింపబడినది.

ప్రభుత్వంవారు యీ విజ్ఞప్తులను గమనించి జమీన్దారీలు సెటిల్మెంటు అయ్యేంతవరకున్నూ యే రుసుమూలేకుండా ఉచితంగా అనాది ఆచారప్రకారం మేకలను మేపుకోవచ్చునియు, సెటిల్మెంటు అయినతర్వాత ఆరీతివ్యవహారమెక్కువ మేపుకొనవచ్చునని ప్రభుత్వం తీర్మానించినట్లు వెంకటగిరి శాసనసభ్యుడు శ్రీ పాతిలేటి వెంకటస్వామిరెడ్డిగారు తెలుపుచున్నారు.

కాలేజిస్టోర్సు

ఎనిమిది సంవత్సరాలుగా దీర్ఘనిద్రలోవుండిన వి. ఆర్. కాలేజి స్టూడెంట్సు కో-ఆపరేటివ్ స్టోర్సును కిట్టిలేపి పునరుద్ధరించారు 28 తేది యం. యస్. రామశర్మ గారిని అధ్యక్షులుగా, సి. వి. నరసింహారావుగారిని ఉపాధ్యక్షులుగా, అక్కాబంతుల రామమూర్తి గారిని కార్యదర్శిగా, రామనాథశర్మ, నాగేశ్వరరావు, రాజరత్నంనాయుడు, జె. ఇబ్రహిం, వి. వెంకటప్పయ్యగారలను డైరక్టర్లుగా ఎన్నుకున్నారు.

స్టూడెంట్సు కో-ఆపరేటివ్ స్టోర్సులో స్టూడెంట్సుకు ప్రాతినిధ్యం లేకపోవడం బాగులేదు. ఈ స్టోర్సును సమర్థనీయంగా నిర్వహిస్తే విద్యార్థులకేగాక, స్కూళ్లకు ఎంతో లాభదాయకంగా వుంటుందనేది గమనించవలెను.

• • •

సిద్దవరపు ఇంటిదొంగతనం

సిద్దవరపు పిచ్చిరెడ్డిగారి యింట్లో 16 తేది దొంగతనంచేసింది బలముంచి రామారాఘవరెడ్డి వని అనుమానిస్తున్నారు. వారింటిలో అపహరించబడిన వాటిలో ఒక టర్కీ టవలును పిచ్చిరెడ్డి, దశంధ రామరెడ్డిగారలు 28 తేది కోర్టులో గుర్తించారు. ఈ కేసులోకూడా చార్జిషీటు షేడో-కేసు దాఖలుచేస్తారని తెలుస్తున్నది.

• • •

ప్రొహిబిషన్ ఆక్టు కేసులు

23 రాత్రి నవాబుపేట సరిక్ పోలీసు నెల్లూరు వెంకటేశ్వరటాకీస్ ప్రాంతంలో కామనికారంలోవున్న కందుకూరు కాలావా ఉప్పులపాడు వాసిని కొత్త వరోజు, కాశవాస్తి ప్రాంతిని సప్పోట వెంకటమ్మగార్లను అరెస్టుచేసిరి. 27 తేది మొదటితరగతి మేజస్ట్రేటు కోర్టు వారి 5/- జుల్మానా విధించెను.

• • •

కందవరం వాసిని దలంవర్ల రమణమ్మ, చింతోపు వాస్తవ్యురాలు పాశం రమణమ్మ గారలు కలెక్టరాఫీసువద్ద వ్యభిచార కార్యనిమగ్నంలో వుండగా 23 రాత్రి 11 గంటల ప్రాంతంలో సరిక్ పోలీసు అరెస్టుచేసి కేసు పెట్టారు. 6 వ తేది విచారణ.

• • •

జిల్లాలో కలరా

5 తాలూకాలలో మాత్రం కలరావున్నట్లు తెలుస్తున్నది. అందులో నెల్లూరు తాలూకాలో 6 గ్రామాల్లోనూ, సూళ్లూరుపేట తాలూకాలో 3 గ్రామాల్లోను వ్యాధిసోకినట్లు తెలుస్తున్నది. నెల్లూరు కోవూరు తాలూకాల్లో యెక్కువగావున్నట్లు తెలుస్తున్నది పరయిన వార్త దొరకలేదు. దొరికిన సంబాయిషీనిబట్టి ఆత్మకూరు, రాపూరు, సూళ్లూరుపేట తాలూకాల్లో 23 తేదితో అంతమయిన వారంలో 7 గురికి వ్యాధిసోకినట్లు, యిద్దరు చనిపోయినట్లు తెలుస్తున్నది.

• • •

పాలిచర్ల రామిరెడ్డి ఇన్‌సాల్‌వెన్సి

కొడవలూరులో రైస్‌మిల్ ఓనర్ పాలిచర్ల రామిరెడ్డిగారిమీద బాకీదారులు ఇన్‌సాల్‌వెన్సి పిటీషన్ దాఖలుచేశారట.

ఈనెలలో యిప్పటికి 8 ఐ.పి.లు దాఖలైనవి.

• • •

నీటిమట్టం

28—1—54 తేది

పెన్న ఆనకట్టక్రింద	0 4 అ.
నెల్లూరు చెరువులో	16.3 అ.
కనిగిరి చెరువులో	15.9 అ.
సర్వేపల్లి ,,	8 05 అ.
అపర్ సాహెబ్ కాల్వ పారుదల	256 ఘ. అ.

• • •

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు	పుట్టి 1-కి	310—0—0
	నుండి 327 వరకు	
కొత్త మొలగొలుకులు	,,	240—0—0
	నుండి 245 వరకు	
జి. బి. నం. 24	,,	280—0—0
జొన్నలు	,,	355—0—0
రాగులు	,,	348—0—0
పాత మొలగొలుకులు బియ్యం 72 శేర్లకట్టు		43—8—0
కొత్తవి	,,	31—0—0
జి. బి. 24	,,	34—8—0

● కొరత 11 పేజీలో

గూడూరు సంగతులు

రిజిస్ట్రారాఫీసులో కి పన్నికివాటులోనే అలవాటు యెక్కువయూలేదు. ఈసంవత్సరం వాటుమాటుగా కేసాలు జరుగుచున్నవి. కన్యాక్ మాత్రం! చాలా తీవ్రమైన కష్టం.

• • •

జనపాల సుబ్బరామయ్యగారు కళ్యాణం కట్టమని యుద్ధం ఆగిపోయింది. మొదలులో పోరాడుకుంటే ఆయన మొదటివి చేవలు మునిసిపాలిటీలకు సైరన్ పూరిస్తున్నారు. మాటిజం నిరీక్షిత కాలంగాను గూడూరుకు యిది యెంతో ఉపయోగంగావున్నది.

సైరన్ పూదేసమయాలు.

ఉదయం	—	5—30
,,	—	7—30
మధ్యాహ్నం	—	12—00
సాయంత్రం	—	5—30
రాత్రి	—	8—00

• • •

పార్కులో లేదిటా చెదాంటా పాడుతుంది. ఒక కాంటర్ లేదు, మాటిమాటికి మాను స్వాతంత్ర్య ప్రాణాల పెద్దా కోతలకు నిమనుపుట్టిస్తున్నారు. విశేషాల్లు వున్నారనేది దయచేసి గమనిస్తే బాగుంటుంది. ఇ కొంతగ గూడ: ఇది మంచిపార్కు. దీనిలో కేవలిబ్బలు, చెత్తపోసులు లేకుండాచేసి సాగ, బల్లలు, చిక్కుడు మున్నగు పొట్టాని పనికట్టేటట్లు గా కుండా అలసిన మనసులకు హాయి కలిగించే పొందైన పూ మొక్కలతో నింపితే బాగుంటుంది. —మా. వి.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 107 of 53, O. S. 79 of 48.

తెప్పలపల్లి పార్వతమ్మ —వాది.

(2) శీలూరు సుశోదమ్మ —ప్రతివాది.

యీ దిగువ యుదాహరించిన ఆస్తిని నెల్లూరు జిల్లాకోర్టు వద్ద 5-4-1954 తేదిన బహిరంగమైన వేలము వేయబడును.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా కోవూరు సబ్ రిజిష్టరులో చేరిన కోవూరుతాలూకా మునిక్తి గ్రామంలో 1-వ ప్రతివాది తాలూకు 2-వ ప్రతివాదికి హక్కు కలిగియున్నది ... చెరువుకట్టకు ... హద్దులు: [తూ] ప్రతివాది ఆయిరాల శేషమ్మది దారి [ద - ప] వాటిదగ్గర [ఉ] శీలూరు పట్టాభిరామి రెడ్డి భాగీస్వరం యీ హద్దులలోని 29½ అంకణ ముల భాగీస్వరం. కిస్తుం రు 650/- లు.

—కె. వి. రమణారెడ్డి - వాది అడ్వకేట్.

నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 207 of 1953.

కొండూరు సుబ్బరామిరెడ్డి —వాది.

మానికొండ సంజీవినాయుడుకర్త రా

—ప్రతివాదులు.

(2) మానికొండ రమణయ్యనాయుడు పురక్ శోభయ్యనాయుడు (3) ఆ రాఘవయ్యనాయుడు (4) ఆ పట్టాభిరామానాయుడు (6) ఆ రామచంద్రయ్యనాయుడు (7) ఆ సుబ్బయ్యనాయుడు (8) ఆ రమణమ్మగార్లకు - పిడూరు మజరా - లక్ష్మీనరస్సాపురం - నెల్లూరు తా॥

ఇందువల్ల 2 to 4 & 6 to 8 ప్రతివాదులకు తెలియచేయునది యేమనగా:- పై నెంబరున వాది మీ మీద ప్రోనోటును బట్టి దావాచేసి యున్నారు. ఇందునుగురించి మీకేమైనా ఆక్షేపణ ఉన్నయెడల పై కోర్టువారియొకట 22-2-54 తేదిన పగలు 11 గంటలకు హాజరై తెలుపు కోవలయును.

—కె. వి. రమణారెడ్డి - వాది అడ్వకేట్.

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 9 of 1954.

పోలు నారాయణరావు —పిటిషనరు.

లేటు పోలు వీరరాఘవయ్యనాయుడు తా॥ బాకీలను గాబట్టుకొనుటకు పై పిటీషనరు కోర్టువారి Succession Certificate ఇప్పించ మని పిటిషను పెట్టుకొనియున్నాడు. అందు గురించి ఆక్షేపణలు గలవారు 9-2-1954 తేదీ ఉ. 10 గం॥కు పై కోర్టుకుహాజరై తెల్పుకోవలెను.

—పోలు నారాయణరావు - పిటిషనరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

I. A. 6 of 54. O. S. 15 of 54.

(1) కాకర్ల సంజీవయ్య
(2) కాకర్ల పుల్లయ్య } —వాదులు.

కోవూరుతాలూకా అనంతవరం గ్రామస్థులందరి తరఫునకెడట్లైవ: (1) మన్నా పుల్లయ్య (2) గోపసాని వెంకయ్య (3) కాకాని శేషయ్య (4) కాకాని లక్ష్మయ్య —ప్రతివాదులు.

యీ నెంబరున కోవూరు తా॥ అనంతవరం గ్రామస్థులందరి తరఫున ప్రతివాదులను రిప్రె జెంటేటివులుగా అంగీకరించి, యీ నెంబరు దావాను వాదులు నడుపుకొనుటకు పర్మిషను యివ్వవలసినదని వాదులు సి॥ ప్రొ॥ 1 ఆర్డి రూలు ప్రకారం పిటీషను దాఖలుచేసియున్నారు. అందుగురించి మీకు ఆక్షేపణలుగలవారు 2-2-54 తేది పగలు 10 గం॥కు పై కోర్టువారి హాజరై తెలుపుకోవలయును.

—శింగంపల్లి రామమూర్తి, వాదుల అడ్వకేట్.

కావలిలో సాంస్కృతికోత్సవాలు

(2 పేజీ తరువాయి)

సినిమాలో కళ కళాత్మకమైన వ్యాపార రూపాన్ని పొందిందని, నాటకాలలో ప్రదర్శించలేని ప్రకృతి సౌందర్యాన్ని సినిమాలలో తిలకించే అవకాశముంటుందని పద్మరాజుగారన్నారు.

తర్వాత కార్యక్రమంలోని సినిమా గాయకుడు ఏ. ఎం. రాజాగారు రావడంవల్ల, స్థానిక వ్యాయామవాది రామస్వామి గారికవయ నాగమణి గారు ఫిడేలువాయించి, శ్రోతలకు మధురానుభూతిని కలుగజేశారు.

సాయంకాలం కావలి కళాశాలవారు 'కళ కోసం' అను నాటికను ప్రదర్శించారు.

ఆంధ్రసాహిత్యం

21 తేది ప్రబంధ కవిత్వమునుగూర్చి, భావ కవిత్వాన్నిగూర్చి శ్రీ కాటూరు వెంకటేశ్వర రావు, వేదుల పల్లి కృష్ణశాస్త్రి గారలుపన్యసించారు.

పురాణములు, ఇతిహాసములు, కావ్యములగూర్చి వెంకటేశ్వరరావుగారు వివరించారు. పురాణములని ప్రభుసమ్మితములని, ఇతిహాసములు మిత్రసమ్మితములని, కావ్యములు కాంతా సమ్మితములని కాటూరువారు తెలిపారు. పురాణములలో భగవంతుడు భూమి మీదఅవతరించి దుష్టశిక్షణ, శిష్టరక్షణచేస్తాడు. జగత్తంతా ఈశ్వరమహిమ అంటుంది పురాణం. ఇతిహాసములలో జగత్తంతా మానవుని కర్మగా చూస్తాము. ఇతిహాసానికి - చరిత్రకు కొంత భేదావుంది అన్నారు.

కృష్ణశాస్త్రిగారు ముచ్చటిస్తూ ఆంధ్రదేశములో నేడు మూడు తరాల కవులున్నారని, మొదటితరంవారు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ప్రభృతులని, రెండవతరంవారు తామని, మూడవతరంలో శ్రీశ్రీ మున్నగువారొస్తారని కృష్ణశాస్త్రిగారు తెలిపారు. తిరుపతి వెంకట కవులు తెచ్చినమార్పులు, నేడు కవుల స్థితిని వివరించారు. కాలంతోపాటు కవిత్వమూ మారుతూవస్తున్నదనికూడా కృష్ణశాస్త్రి గారు వుద్ఘాటించారు.

సాయంకాలం శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తిగారి హరికథా కాలక్షేపం జరిగింది.

కాళిదాసు తర్వాత రవీంద్రుడే!

22 తేది 'నాటకము' అన్న విషయంపై కాటూరి, వేదులపల్లి మాట్లాడారు.

సాయంకాలం విశ్వకవి ఠాకూరు చిత్రపటావిష్కరణ మహోత్సవం జరిగింది. కృష్ణశాస్త్రిగారు రవీంద్రుని రూపపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ పెద్దాడ రామస్వామిగారు అధ్యక్షతవహించారు. కాళిదాసు తర్వాత రవీంద్రుని వంటి మహాకవి జన్మించలేదని శాస్త్రిగారు అన్నారు. రవీంద్రుడు అఖండఖ్యాతి ఆర్జించిన భావకవి యని కొనియాడి ప్రశంసించారు.

సాయంకాలం ఆచంటర్ల రచించిన 'మల్లమ్మ తీరును' అను నాటికను కావలి కళాశాలవారు ప్రదర్శించారు.

బొబ్బిలి బృందం 'బొబ్బిలియుద్ధం' బుర్రకథ చెప్పినది సభాస్థలిలో ...

ఆంగ్లసాహిత్యము

23 తేది హైదరాబాద్ ఈవెనింగు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ పెద్దాడ రామస్వామిగారు ఆంగ్లసాహిత్యాన్నిగూర్చి మాట్లాడారు. షేక్స్పియరు, వర్డ్స్వర్త్, షెల్లీ, కీట్ మున్నగు ఆంగ్ల కవులనుగూర్చి, వారి రచనలలోని విశిష్టతనుగూర్చి వివరించారు. షేక్స్పియరు నాటకరచనను గూర్చి కూడా ముచ్చటించారు. స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారిని ప్రశంసించి, నాయుడుగారితో పరిచయమున్న వ్యక్తులెవ్వరూ గొప్ప వ్యక్తి అగునని, వారు వ్యక్తులలో అణగి యున్న ప్రతిభను పైకి తీసి దానికి తగిన వ్యక్తిత్వాన్ని కల్గించువని రామస్వామిగారు వుద్ఘాటించారు.

తదుపరి నవ్యాంధ్ర సాహిత్యాన్నిగూర్చి శ్రీ కేతవరపు సత్యనారాయణగారు వుపన్యసించారు. మానవ వికాసాన్ని పెంపొందించేదే నిజమైన సాహిత్యమని వారన్నారు.

సాయంకాలం సంస్కృత నాటకములందలి శిల్పమునుగూర్చి కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు వుపన్యసించారు. షేక్స్పియరుతో పోల్చదగినవాడు మన కాళిదాసని, పాశ్చాత్య సారస్వతంకంటే మనది గొప్పదని తన అభిప్రాయమని సత్యనారాయణగారు వుద్ఘాటించారు. నాటకము, అందలి రసములు మున్నగు అనేక విషయములగూర్చి ప్రౌఢంగా మాట్లాడారు.

తర్వాత కావలి కళాశాలవారు తెలుగుగడ్డ లను నాటికను ప్రదర్శించారు.

బి. యస్. రెడ్డి, కృష్ణశాస్త్రి గారలకు సన్మానం

ఆఖరుదినం (24 తేది) శ్రీ జవాహర్ భారతి రామయ్య పంతులు గారు 'స్నాతకోపన్యాసము' యిచ్చారు.

'విశ్వోదయం' విశేషమును ప్రిన్సిపాలు రామానుజరావునాయుడు గారు చదివారు. విశ్వోదయం నాలుగు ఆశలతోరణ పెంపొందించదని, విద్య, విజ్ఞానప్రచారం, సంఘసేవ, అని, ఈ ఆశయ నిర్వహణంలోనే కాలేజీ స్థాపించామని, విజ్ఞాన వారోత్సవములు జరుపుతున్నామని, సంఘసేవలో భరోసాలవ విద్యాకేంద్రమును స్థాపించమని అందులో వివరించారు.

విశ్వోదయం ఇంతటి మహోత్కార్యాలు సాధించుటకు ప్రిన్సిపాలు రామానుజరావు నాయుడు, దొడ్ల రామచంద్రారెడ్డిగారల కృషే కారణమని శివరామయ్యగారు శ్లాఘించారు.

సాయంకాలం 4.30 గంటలకు ఉ త్తమ దలవ చరిత్రకర్తలకు శ్రీ బి. యస్. రెడ్డి, కృష్ణశాస్త్రి గారలకు సన్మానంజరిగింది. ఇరు వురిని మంగళవాద్యాలతో వారి బసనుండి సభాస్థలికి కొనితెచ్చి, ప్రత్యేకంగా అమర్చిన పువ్వులపాన్పుమీద ఆసీనులను గావించారు. ఈ సన్మాన మహోత్సవానికి శ్రీ భాషా మల్లు రావుగారు అధ్యక్షతవహించారు. ప్రత్యేక వేదికమీద శ్రీ బెజవాడ రామిరెడ్డి, పాలగుమ్మి పద్మరాజు, పెద్దాడ రామస్వామి, కాటూరు వెంకటేశ్వరరావు, వేదుల సత్యనారాయణశాస్త్రి గారలు ఆసీనులయ్యారు.

అధ్యక్షులు బి. యస్. రెడ్డి, కృష్ణశాస్త్రి గారల వేదికమీదకి తీసుకొచ్చారు. బి. యస్. రెడ్డి గారికి సమర్పించబడ్డ సన్మానపత్రమును శ్రీ పసుమర్తి సత్యనారాయణగారు, కృష్ణశాస్త్రి గారికిచ్చిన సన్మాన పత్రాన్ని ప్రిన్సిపాలు గారు చదివారు.

విశ్వోదయం తరఫున కళాశాల అధ్యాపక

(తరువాయి 12 పేజీలో)

ఆత్మకూరు తాలూకాలో చెరువులు

[3-వ పేజీ తరువాయి]

ధీమవరం వగైరా గ్రామాలమీదుగా కలిగించి ఒకరోడ్డు; ఆత్మకూరు సోమశిలరోడ్డులో కుంచాలపల్లెనుండి పొతర్లపల్లి, మంగుపల్లి వగైరా గ్రామాలమీదుగా నెల్లూరు - బొంబాయి రోడ్డులో కలుపుతూ ఒకరోడ్డు; తేరాయపల్లె నుండి బొంబాయి - నెల్లూరురోడ్డుతో కలుపుతూ ఒక రోడ్డును వేయాలని గవర్నరుగారినికోరారు.

వైద్య సహాయం విషయంలో ఆత్మకూరులో స్త్రీలకు ప్రత్యేకంగా సౌకర్యం కలుగచేయాలని; నెల్లూరు థర్మల్ స్టేషను విద్యుచ్ఛక్తిని ఈ తాలూకా కిప్పించాలనికూడా విజ్ఞప్తిలో తెలియజేశారు.

శిస్తువసూళ్లు

శిస్తు, ఇతరబకాయిల వసూళ్లు ఫిబ్రవరి 15 నుండిగాక ఏప్రెల్ 15 నుంచి చేయాలని విజ్ఞప్తి చేశారు. — మా. వి.

నిర్మాణంలోవున్న ప్రాజెక్టులు

[3-వ పేజీ తరువాయి]

ఆనకట్ట దక్షిణదేశంలో తుంగభద్ర. దిగువ భవానీలు, హీరాకుడ్ పశ్చిమ బెంగాలులో దామోదరలోయస్కీము. పశ్చిమ బెంగాలులో మయూరాక్షి ప్రాజెక్టు, వుత్తర ప్రదేశ్ లో నాగార్జునసాగర్ - యీ పెద్ద ప్రాజెక్టులు పై సూచించిన యుభివృద్ధికి కారణములు.

భాక్రానంగల్ ప్రాజెక్టు

భాక్రానంగల్ ప్రాజెక్టుస్కీములో నంగల్ వద్ద ఒక దాము, భాక్రావద్ద 680 అడుగుల ఎత్తునదాము, పవర్ స్టేషన్లు, ట్రాన్స్మిషన్ లైన్లతో కూడిన నంగల్ పవర్ ఛానల్, కాలువలున్నవి. కొన్ని గేట్లు అమర్చబడడం తప్ప నంగల్ డాం నిర్మాణమంతా పూర్తి అయింది. అది 955 అడుగులపొడవు, 90 అడుగుల ఎత్తుకలిగి డైవర్షన్ డాముగా వుపయోగపడి, భాక్రావద్ద ఒక కాలువను నిర్మించుటకుగా ఏర్పడి కాలువలకు సక్రమంగా నీరు సరఫరాచేస్తుంది. సట్లెజ్ నదీప్రవాహమును మరలించుటకు రెండు టన్నెల్సు నిర్మించబడియున్నాయి. ఇవి అరమైలు పొడవు, 50 అడుగుల వడిమికొలతకలిగివున్నాయి. 12,500 క్యూసెక్కుల శక్తిగల 40 మైళ్ల పొడవు నంగాల్ పవర్ ఛానల్ నిర్మాణంలైన్లుకొనసాగి పూర్తి అయింది. 1954 జూలైకల్లా మొదటి పవర్ స్టేషను పని ప్రారంభిస్తుంది. 1956 వరకు బరులో రెండవ పవర్ స్టేషను పూర్తి కావచ్చునో, అప్పుడు మొత్తం 96,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, వుత్పత్తికాగలుంది.

ముఖ్యమైన భాక్రానంగల్ కాలువల పొడవు 638 మైళ్ళు. చిలుకాలువల పొడవు దాదాపు 2,100 మైళ్ళు. ఈ ప్రాజెక్టు 1959 లోపూర్తి కాగలదు. మొత్తవ్యయం 150 కోట్లరూపాయిలు. ఒక సంవత్సరానికి 11 లక్షల 30 వేల టన్నుల వ్యవసాయిక పదార్థాలు, 8 లక్షల టన్నుల ప్రత్తి, 5 లక్షల టన్నుల పంచదార, ఒక లక్ష టన్నుల కాయధాన్యములు, నూనె విత్తులు. 1954 జూలైలో 6 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. ఇప్పటికే ఒక లక్ష ఎకరాల ప్రాంతంలో వ్యవసాయం కొనసాగుతున్నది. విదేశ సాంకేతిక సహాయంతోపాటు మన ఇంజనీర్లు టన్నెల్సును నంగాల్ డామును విజయవంతంగా నిర్మిస్తున్నారు. ఈ దేశంలో అతి కష్టమైన ప్రకటించ సాధ్యంకాని ప్రాంతంలో కాలువలు త్రవ్వుతున్నారు.

[సశేషం]

యడవల్లి - నర్సా వివాదం

'మల్లర్' సమాధానం

సినిమాకవి యడవల్లి - నర్సా మధ్యజరిగిన వివాదవిషయంలో యడవల్లి విమర్శలకు 'మల్లర్' సమాధానాన్ని దిగువయిస్తూ ఈ వివాదాన్ని యింతటితో ముగిస్తున్నాము.

—సం. జ. రై.

"యడవల్లి - నర్సా" వివాదాలనుగురించి నేనేమీ వ్రాయకుండా మౌనం వహించి వూరుకోవడం కాగలేదని – కొందరు పాఠకులు, కొందరు సినీవర్గాలవారూ అన్నారు. అందువల్లే ఈమాత్రమయినా వ్రాస్తున్నాడి.

"కాయిల్లు" చిత్రంకాలాకు సంభాషణలు అంతబాగా వున్నవ్వరు – నర్సాచిత్రానికి యడవల్లివ్రాసిన సంభాషణలు ఎందుకు కాపుం దకపోయాయి" అన్నప్రశ్నని వెంకటరెడ్డి అనే ఒక సూడూహపాఠకుడు అడిగాడు. "కాయిల్లు" దర్శకుడైన కామయ్యగారిని – ఆ చిత్రంకాలాకు సంభాషణల్ని వ్రాసించి ఎవరో చెప్పకుని అడగ్గా – మహాకవి కృష్ణశాస్త్రిగారే "కాయిల్లు" చిత్రానికి సంభాషణలు, పాటలు వ్రాశారని చెప్పాను. యడవల్లి సంభాషణలు వ్రాయలేదనీ – కృష్ణశాస్త్రిగారు చెప్పుకి రావందువల్ల – ఎవ్వడయినా డైలాగ్ అవసరమైతే – తానూ, కమిశీరయితే ఆలోచించి చెప్పిన డైలాగ్‌ని తెలుగులోకి యడవల్లి అనువదించేవాడనీ శ్రీ కామయ్యగారు చెప్పారు. యుపకుడని అభిమానించీ – కృష్ణశాస్త్రిగారికింద పనిచేసిన వేమవుంటుందనీ – తాము యడవల్లిపేరుని ప్రైటిల్స్ లో వుంచడమైందనీ చెప్పారు. కృష్ణశాస్త్రిగారు వ్రాసిన డైలాగుల్ని తానే వ్రాశానని యడవల్లి చెప్పుకోవడం పాపమనీ అనికూడా కామయ్యగారు చెప్పారు. నర్సావారు తనని కోరినప్పుడు ముందుగా కృష్ణశాస్త్రిగారికేమనిచెప్పి – సెట్లుమీదకూడావుండి పనిచెయ్యాలంటే, అప్పుడు యడవల్లిపేరుని చెప్పాననీ, కమిశీ డైలాగుల్ని ఆధారంగా తీసుకొని తెలుగులో సంభాషణల్ని వ్రాసుకోకపోతారా అన్న ధైర్యంతోనే తాను ఈయుకపుస్తి సినారాను చేశావనికూడా కామయ్యగారు అన్నారు.

దీన్నిబట్టి – 'కాయిల్లు' సంభాషణల రచయిత – యడవల్లికాదని కేటంతెల్లం కావడం లేదా? యడవల్లి నర్సాకివ్రాసిన సంభాషణల్ని నేను చదివాను. "కాయిల్లు" సంభాషణలవిధంగా, వాటికక్కడాలేదు. ఆపాంతరాలూ వాటికవరలేదు.

"మనసునవిలితివ మన్మధుడవకడే - మదిలో నిండిన మూనతమే" అన్నపాట అర్థంకాకపోకు కాథపడ్డ మల్లర్‌గారికి పాటభూతి అంటాడేమిటీయన. పాటభూతి చెప్పారు. కావుంది. దాని అర్థం చెప్పకపోయాడు పాపం.

"రండయ్యా రండయ్యా పండరీపురమునకు" లాంటి విడి గ్రామఫోనుపాటల్లాగా – సినిమాపాటల్లో కొన్ని అర్థంకావని శ్రీ మల్లర్‌గారికి తెలియనందుకు – తానున విచారించడం కొనికి?

'రండయ్యా రండయ్యా పండరీపురమునకు' అన్నది పాట కాదనీ "పండరిధ్వజ" కీర్తన అనీ తెలియజెప్తున్నాను. ఈధ్వజకీర్తనకి అర్థంలేదని అనడం తెలివితక్కువ. తెలుగువాడు అయివుండీ ఈతెలుగు ధ్వజకీర్తనని అర్థం చేసుకోవడం మూర్ఖత్వంకాదా? ఆమాత్రపు భావనయినా అర్థం చేసుకోలేకపోవడం శోచనీయం.

సినిమాపాటల్లో కొన్ని అర్థంకావూ? అర్థంకాని పాటల్ని చిత్రాల్లో పెట్టకపోతే కాకుండాపోతారూ? అలాటి అర్థంలేని పాటల్ని రచించకపోతే, భగవద్గీతలూ, పెంకటాయిలమ్మలూ – రచనకు విరోధించినట్లవుతుంది. వర్ణిత పరమవిశ్రాంతి నిర్మించ పాశ్చాత్యమవుతుంది.....ఇంతకీ చెప్పవొచ్చేదేమంటే, ఆ మధ్యకాలం వ్రాసిన పంభాషణలలో తీసివ తిరస్కారంకాకా వాటిని పెయ్యడంవల్ల ఆ చిత్రాన్నంకా బుగ్గిపాలు చెయ్యాల్సివచ్చింది. పరమాత్మ కొంతమంది కేలడాకా వట్టం!!!"

"వ్యర్థసీమ" – 49 వ వీక్ – జనవరి 31 ఇజ్యోతిహారం గురించి వ్రాసివదాన్ని చదివి – మరచయిత విషయం ఆలోచించండి మీరే.

నీఅర్థం ఏమిటో మాటంవల్లని చెపితే ఏం అర్థమవుతుందని" యడవల్లి ప్రశ్నిస్తున్నాడు. కావ్యరాజకీర్తనల్ని తీసుకోండి, శ్లేష్యాపదాల్ని చూడండి, బాలలీలవిండి, అవంభ్యాకంగావున్న పీటి పేపల్లనిని అయిజాపకే చదవండి ఏం అర్థమవుతుందో మీకే తెలిస్తుంది! అర్థంకాని, అర్థంలేని వల్లని ఏభావాలూ వుండవు. భావని అర్థంకాకుండాలేని మనుషులకి పల్లకీకాయ ఏదీ అర్థంకాకపోవచ్చు.

"కాకు నర్సావారిని కించపరచాలనే దురుద్దేశమేమీలేదు. అకాశపత్రికల్లో అకాశంధాంగా ప్రచారంచేయించివుండేవాడ్లనేమో" అంటున్న యడవల్లిమాటలం ఎలావున్నాయో చూడండి. పత్రికలన్నీ ఈయవసుస్పిటిలా వేస్తున్నట్లూ, ఈయన ప్రచారం చెయ్యకుంటే అని చేసినట్లూ!! ఎందుకీ పిచ్చికాకులు? పత్రికలన్నీ ఈయనసొమ్ము అయినట్లే మాటలు!

కొన్ని వెలుకిందట 'జమీకైరైతు'లో 'యడవల్లి పెంట్లు'ని అభివర్ణిస్తూ వ్రాశాను. అందులోని పాత్రలూ, పన్నివేశాలూ, పాత్రల పేర్లూ యడవల్లి సృష్టించినవికావని – తెలిసిన్ని

● కొరవ 10 పేజీలో

రెడ్డి అండ్ కో
(రిజిస్టర్డ్)
H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]
కుష్టు — బొల్లి
సుఖరోగాది చికిత్సానిపుణులు
కేటలాగు ఉచితము.
— విజ్ఞప్తి —
మహాశయులారా!
మెల్లూరు మునిసిపల్ చట్టుప్రక్కల బిల్లలు వారి పాఠశాల్యార్థం మా బ్రాంచి ఆఫీసు మెల్లూరులోవుండగా ఈ ప్రతినిధిలో పెట్టియున్నాము. మా కంపెనీ ఔషధములు కేటలాగులో నిర్ణయించియుండుట ధరలకే మా మెల్లూరు బ్రాంచిలోనూడా తగు పలుకులతో మా ఔషధములే విక్రయించబడుచున్నవి. మాపద్ద తక్కువమొత్తంవిన తగు అనుభవశాలి మెల్లూరు బ్రాంచి మేనేజరుగా నియమించివున్నాము. కావ మా ఔషధములు కాలసివారు వైద్యబ్రాంచిలోపుయ్యి కొనుటలాధికరము. వృథాశ్రమ. తప్పకుండకొనుడును.



డోంగ్రేగాలి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యమునిచ్చును

ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీకైరైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం. జ. రై.

• • •

యం. నాగరాజసింగ్ విడిగుంటపాళెం

ప్ర: 1937 వ సంవత్సరంలో పంచిట్ నెహ్రూ కాంగ్రెటాకీన్‌కారి 'అ చ్యు త్ క న్య' చిత్రంలో నటించిన కొవికారాణిని అభినందిస్తూ లేఖ వ్రాశారు. ముఖ్యమంత్రి పదవిలో వున్నముగా అవా రాజకీ అనుమ సినిమాల్నే చూడవద్దంటున్నారు? అల్పాహారవిందుకు, డిన్నర్ అకు ఆహ్వానించిన కారి చిత్రాల్ని మాత్రమే చూడమవడంలో కాంగ్రెసుద్దేశం? (అవ్యయార్)

ఉ: మనిషట్టుకొని కొంతమంది అప్పుడప్పుడు పైల పడుతూంటారు. అలాటివాళ్లే మాట అని ఎక్కరూ విమర్శయిస్తారు. విమర్శయిస్తే-ఈపాటికి ఎన్ని సినిమాహాలులో కివాలా తియ్యాల్సివుంది.

* * *

వి. సుదర్శనరావు నెల్లూరు

ప్ర: అంజలీ పిక్చర్స్‌వారి 'అనార్కలి' లో రంగారావుని అప్యుగా పెట్టేలమలు. క్రితర్సని పెట్టుకూడదా?

ఉ: శకుర్ బాధని పెట్టకూడదా? అని పి. వెంకటరత్నంగారు విజయా డమంచి నూచిస్తూన్నారు. ఇంత పంచేకంటే మీ మీ సూచనల్ని అంజలీపిక్చర్స్, మెడాన్ 18 అన్న చిరునామాకి పంపించండి.

* * *

కె. రాదయ్య గూడూరు

ప్ర: ఇక్కిరంగంలో కృసిద్ధికెక్కిన పటుడు కాగేశ్వరరావుని. విజయా వాహనిని, వాహినీవాహనిని 'లుగ్' బేనుగోకి పోవడానికి కారణమేమి? వారికి అయువపై శ్వేషమా?

ఉ: శ్వేషభావం ఉండికాదు. కాగేశ్వరరావుకి తగినపాత్రి లేదనేమో.

* * *

టి. వెంకటసుబ్బయ్య విడిగుంటపాళెం

ప్ర: ఆంధ్రికావ్యాల్లోం వేరయికాగాని తెలుగు ఫిలిం సంస్థలు విజయనాడకి ఇంకా మూరకపోవడానికి కారణం ఏమిటి చీ!

ఉ: కర్మాణి మూరలేకేం అని అడిగినకాదు, వయం. చిత్రపరిశ్రమకి మెడాన్‌లా అనుపైన పట్టణం ప్రస్తుతం ఆంధ్రికోలంలో ఎక్కడాలేదు. అయిన - కోటిమనుషులూ కూడా కొక్కొంపులు కొనుకోవాలనుకోవడం మూర్ఖం.

* * *

ఆరణి దశరధరామిరెడ్డి కురుగొండ

ప్ర: 25-12-53 వ జమీకైరైతు ప్రశ్నోత్తరావళిలో మీరువ్రాసిన ఒకపుస్తకం చదివాను. ఆ అపుమాన్ని తీర్చండి.

ఉ: ఓకి గవ్యకవితకుల చేవ కొమ్మి "ఓత్వం". వెంకట్టి ఓ. "రవ్వలు"- అల్లేటి రవయిత.

* * *

● కొరవ 10 పేజీలో

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No 154754)
మామందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది
దిగులుపడవలదు.
వారంమందు రు 8-12-0 లు.
బొమ్మా జీవేంద్రి
(కాయ్ కోళ్ళు కుందేళ్ళు) విల్లూరు.

యోగ రత్నాకరము
ఆయుర్వేదాశ్యములు గోడవారందరు చదువుకొనదగిన
వర్ణితము - ద్వితీయసంపుటములు రు 13 లు.
ఖర్చులు వర్తిస్యము.
డాక్టర్ వేటూరు శ్రీనివాసాచార్యులు
దండువారిపల్లి – నెల్లూరు.

ఇనాం రైతులకు జరుగుచున్న అన్యాయాలు

నెల్లూరులో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారికి రైతుల నివేదిక

5-1-54 తేదీన జమీన్ రైతు ఆఫీసులో నెల్లూరుజిల్లాలోని ఇనాం రైతులు శ్రీ గోపాల రెడ్డిగారిని కలుసుకొని తమకు ప్రస్తుతం జరుగు చున్న అన్యాయ అక్రమముల గూర్చి వివరించిరి.

కొన్ని గ్రామాలలో అనాదిగా రాళ్ళు శిస్తులు చెల్లిస్తూ వంశపారంపర్యంగా భూముల మీరాయిషీ హక్కు అనుభవిస్తున్న రైతులను భూములనుండి వెళ్లగొట్టుటకు నోటీసులిచ్చారని, చట్టప్రకారం శిస్తుతగ్గుదల యేర్పడ్డా అది అమలుజరుగకుండా కోర్టులద్వారా అడ్డుపడు తున్నారని అందువల్ల నాల్గయిదు సంవత్సరాల శిస్తు ప్రభుత్వంగాని, ఇనాందారుగాని వసూలు చేయకుండా నిలబడడంవల్ల ఒక్కదఫా శిస్తులు రైతులు కట్టలేనిస్థితికి వచ్చినారని, సివిల్ కోర్టులు యెస్టేట్లని తీర్పుయివ్వడం, యెస్టేటు ట్రిబ్యునల్సు యెస్టేటుకాదని తీర్పు యివ్వడం, పై కోర్టులున్న గుచ్చుకోకపోవడంతో రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారనీ, మీరాయిషీ హక్కుల వలన అస్థిరంగావున్నందున అప్పులు కూడ పుట్టడంలేదని, కొన్ని ధాన్యంశిస్తు గ్రామాలలో శిస్తుతగ్గుదల చట్టప్రకారం శిస్తులు ఏర్పడి నాల్గయిదు సంవత్సరాలు ప్రభుత్వమే వసూలుచేసిందని, కోర్టుల, ట్రిబ్యునల్సు తీర్పుల పరస్పర విరుద్ధంతో ప్రభుత్వం వసూలుచేసిన నాల్గయిదు సంవత్సరాల శిస్తుగూడా ఒకదఫా ధాన్యరూపేణచెల్లించమని భూములనుండి వెళ్లి పొమ్మని ఇనాందారులు రైతులకు నోటీసులు కూడా యిచ్చారని, యిట్లా అనేక గ్రామాలలో రకరకాలైన యిబ్బందులు ఇనాందారుల వల్ల కలుగుచున్నవని, ఒక్కక్షణం కూడా యిక గ్రామాల్లో నివసించేస్థితి లేకపోవడం ఏర్పడిందని, ఇన్నిటికీ తమకష్టాలు నివేదించగా గోపాలరెడ్డిగారు సానుభూతితో విని తను స్వయంగా చేయగలిగిందేమీ లేదని ప్రభుత్వానికి యీ విషయాలు తెలుపుతానని చెప్పిరి.

—మా. వి.

* * *

నెల్లూరుజిల్లాలో ఇప్పటివరకు 1284 ఎస్టేట్లు స్వాధీన పెట్టుకొన్నారు. సివిల్ కోర్టులు అడ్డు పడిన కారణంగా ఇంకా 113 ఎస్టేట్లు స్వాధీన పెట్టుకోబడవలసియున్నవి.

రైతులకు ఋణవసతి

ఆంధ్రరాష్ట్రంలో గ్రామీణ సహకార పరపతి సంఘాలద్వారా ధారాళంగా రైతులకు ఋణవసతి కల్పించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రైతులకు సరియైన ఋణవసతి చూపకముందే మారటోరియం ప్రకటించడం మంచిది కాదనేది ఆంధ్ర ప్రభుత్వం దృష్టియై వుంది. ఈ నిర్ణయం సముచితమైనదే.

ప్రశ్నోత్తరావళి

(9వ పేజీ తరువాయి)

ప్ర: సినిమా నటీనటులు వచ్చినప్పుడు కూడిన ప్రజలు రాజకీయ నాయకులు వచ్చినప్పుడు రాని కారణమేమిటండీ?

జ: కొత్త వింత పాత రోత!

* * *

హెచ్. శ్రీనివాసరావు — నెల్లూరు

ప్ర: ప్రస్తుతం మన చిత్రరంగంలో పాత్రని బట్టి నటీనటుల్ని 'బుక్' చేస్తున్నారా? లేక నటీనటుల్నిబట్టి పాత్రల్ని సృష్టిస్తున్నారా?

జ: కేస్ని బట్టీగాదు కేవలం అభిమానంకొద్దీ.

* * *

ప్ర: "పక్కింటిఅమ్మాయి" పోలికిచ్చే సందేశ మేమిటి?

జ: పక్కింటి అమ్మాయిలు సాధారణంగా సందేశం ఇవ్వరు, పుచ్చుకుంటే తప్పు!

యడవల్లి-నరసా వివాదం

[9-వ పేజీ తరువాయి]

చారిత్రాత్మక ఆధారాలులేని మెంట్లకి అవిధమైన స్వరూపాన్ని రచనలో కల్పించింది ఆయనకాదనీ, శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు గారనీ నేనే తెలియజేస్తున్నాను. శ్రీ ఇంటూరి రచనలోని మెంట్లే - యడవల్లి మెంట్ల అవడం విచిత్రం కాదా? చారిత్రాత్మక ఆధారాలు లేవనుకొని ఇంటూరివారి 'మెంట్ల'లోని పాత్రలూ, పన్ని వేశాలూ, పేర్లు యడవల్లి 'మెంట్ల'కి ఎలా వచ్చాయి? ఇంటూరి "మెంట్ల" పరిశీలిస్తే ఈ నిజం బయటపడింది.

పైగా ఈ పెద్దమనిషి నాకు సానుభూతులు చెప్పకొస్తారు!

"జమీన్ రైతు" లాంటి స్టాండింగ్ జర్నల్ కి ప్రాధాన్యతనిచ్చి అంతమాత్రమైనా చెప్పావు కాని యడవల్లికి ప్రాధాన్యతనివ్వకూడదు" అని వర్ధకుడు స్వామిగారు ఇదివరలోనే చెప్పారు. అందుకే అనుకుంటాను వారు ఆ పని దీన్ని పట్టించుకోలేదు.

నందికొండ కోతలలో జరిగిన అన్యాయం

దర్శిలో జరిగిన తాలూకా మహాసభలో నిరసన

నందికొండ కమిటీ ఆధ్వర్యాన దర్శి తాలూకా నందికొండప్రాజెక్టు మహాసభ దర్శిలో 3 తేది ప్రాజెక్టుకమిటీ అధ్యక్షులైన శ్రీ డా॥ ఎద్యన్నగారి అధ్యక్షతన జరిగింది.

ప్రాజెక్టుకమిటీ అధ్యక్షులు శ్రీ కోమారి కన్నయ్య, దర్శి, వినుకొండ తాలూకాల లోక్ పార్టీ కార్యకర్తలు, తాలూకా ప్రజాసోషలిస్టుపార్టీ ఆర్గనైజరు దప్పం వెంకటస్వామి ప్రభృతులు సభలో పాల్గొనిరి. మహాసభకు తాలూకా నలుమూలలనుండి ప్రతినిధులు విచ్చేసిరి.

జిల్లా లోక్ పార్టీ కార్యదర్శి రావిపాటి మహానందగారు సభను ప్రారంభిస్తూ రాయలసీమ, విశాఖ, శ్రీకాకుళంజిల్లాలకంటే యీ ప్రాంతం ఎంతో వెనుకబడివున్నా మంత్రులు రాజకీయనాయకులు దీనిని పూర్తిగా విస్మరిస్తున్నారని, ఏటా నాలుగైదుమాసాలు తాలూకాలోని ప్రజలు డెల్టాప్రాంతాలకు వలసపోవలసి వస్తున్నదని, యీ దుర్భర పరిస్థితులనుచూచి సానుభూతిచూపేవారు కనుపించలేదని, గత మద్రాసు మంత్రివర్గమంతే కృష్ణా-పెన్నాపై దృష్టి కేంద్రీకరించి, మెట్టతాలూకాల కన్యాయంచేసి కలపెట్టిందని; ప్రాంతీయదురభిమానాలకు లోనైయున్న నేటి ప్రభుత్వం దీని వంక చూడడంలేదని, దానివల్ల రైతులందరు నడుంకట్టి నందికొండప్రాజెక్టు పంచవర్ష ప్రణాళికలో చేర్పవలెనని ఆందోళన చేయాలని, యీ మార్చి 31 లోగా ప్రణాళికలో చేరకపోతే ఇక యిప్పుడు సాధ్యంకాదని మహానందగారు హెచ్చరించారు.

తరువాత శ్రీ కోమారి కన్నయ్య గారు దీర్ఘంగా ఒకగంటసేపు, కృష్ణా-పెన్నారు-నందికొండ-సిద్ధేశ్వరం-పులిచింతల పథకాలను వివరిస్తూ నందికొండ ప్రపంచములోని ప్రాజెక్టులలో పెద్దదైనదనియూ, ఖోస్లా సూచించినచొరకు పంచవర్ష ప్రణాళిక రెండవభాగంలో నందికొండను చేర్చి దానితోపాటు రాయలసీమ అవసరాలుతీర్చుటకు డా. కె. ఎల్. రావుల విస్తృత పథకము, ప్రారంభించి వెనుకబడిన యీ ప్రాంతాలన్నిటిని అభివృద్ధి చేయాలని కోరుతూ, నందికొండకాల్వ వ్యాప్తమునుచూపి, అందుకొన్న లలో జరిగిన అన్యాయాన్ని వివరించి ప్రజలంతా యీవుద్యమములో పాల్గొని శీఘ్రకృషి చేయాలని ప్రార్థించిరి. తరువాత ప్రజాసోషలిస్టు నాయకుడు వెంకటస్వామి "ప్రభుత్వం మంత్రివర్గపు ఆలోచిత ధోరణిని విమర్శిస్తూ కేంద్రంలో ప్రాజెక్టులు నిర్మించుటకు జమీందార్లకు, వడ్డీలకుయిచ్చు ధరలను తగ్గించాలనియూ, యీప్రాజెక్టు కృషిలో తమ పార్టీ సహకరించుచుండని హామీయిచ్చిరి.

అధ్యక్షులు ఎద్యన్నగారు మాట్లాడుతూ తాను రాయలసీమవాసినియూ, యిచ్చటి ప్రజలబాధలు చూస్తుంటే తన హృదయం గోచరమైందనియూ, ప్రాజెక్టులకృషిలో ప్రాంతీయభేదాలు ప్రభుత్వం తీసుకరాకూడదనియూ, నిష్పక్షపాతమైన యింజనీర్లచే విచారణ చేయాలని, లక్షలాది ప్రజలకు తిండిపెట్టగల్గి కొన్ని లక్షలఎకరాలకు నీటినిస్తూ రెండు ప్రభుత్వాలకు సంబంధించిన యీ నందికొండ ప్రాజెక్టును తప్పక ఆంధ్రప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో చేర్చుటకు ప్రయత్నించాలని కోరిరి. ప్రభుత్వం చేయకుంటే ప్రజలు నిద్రపోరాదనియూ, గాంధీమహాత్ముడు చూపిన త్యాగము, ధైర్యము ప్రజలు అలవరచుకొని కృషిచేయాలని కోరిరి. తర్వాత యీ క్రింది తీర్మానములు ఆమోదించబడినవి.

తీర్మానము

"పంచవర్ష ప్రణాళిక రెండవభాగములో చేర్చి ఏప్రియల్ 1 నుండి అమలుజరుపుటకుగాను కోస్లా, కొయనా, హీరాకుడ్, చాంబల్ ప్రాజెక్టులతోపాటు పని ప్రారంభించుటకు వెంటనే ఆంధ్రప్రభుత్వం ప్రోత్సాహించిన కేంద్రము నందికొండకు ప్రథమస్థానమిస్తూ చేర్పించుటకు కృషి చేయాలనియూ, అలాచేయనిచో ఆంధ్రప్రజలు తీవ్ర అసంతృప్తి కనబరచారని ఆంధ్రప్రభుత్వాన్ని సభవారు హెచ్చరించు చున్నారు."

శ్రీ యిన్నయ్యగారి వందనసమర్పణతో సభ ముగించబడినది.

—మా. వి.



అజంతా చిత్రాలు

అనాడు ఏనాడో వ్రాసిన అజంతాచిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆకళాకోమలత్వాలూ ఈనాటి మహిళాలోకంలో అరుదు. మాతృత్వానికి అర్హతనిచ్చే పరిపూర్ణారోగ్యం యీనాటి స్త్రీలలో లోపించింది. ఏమరుపకుండా 'అరుణ' వాడితే, ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భసంబంధమయిన రుగ్మతలు అన్నీ తప్పక అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణ

గర్భాశయ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనము. (అన్ని మందులషాపులలోనూ దొరకును)

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్

మదరాసు - 17.

ప్రభాతప్రెస్-నెల్లూరు

అట్టపెట్టెలు — రబ్బరు స్టాంపులు, లిత్తోప్రింటింగ్ — కలర్ ప్రింటింగ్, పుస్తకములు — పెండ్లిపత్రికలు

అన్నిరకాల అచ్చుపనులు

విజయవాడ సబ్ కోర్టులో

S. C. 532 of 1951. E. P. 3 of 1953.

బంక గురుమూర్తి —D. H. R.

పయిడిముక్కల జార్జి సాకిన్ - విజయవాడ —J. D. R.

యీడిగువ పెద్దూర్యలదాఖలా విజయవాడ సబ్ డి. వాదియిలాకా గొల్లపూడి పంచాయితీ యేరియాలో వున్నట్టిన్ని యీ డిక్రీకొరకింద జప్తుకాబడి విజయవాడ సబ్ కోర్టులో 1-2-54 తేదిన వేలము జరుగును.

డి॥ స 6 వ యి 1-26 ట్లు మెరక

డి॥ స 124/A వ యి 1—28 ట్లులో యి 0-50 ట్లు తోటపల్లం భూమికి హద్దులు:-

[తూ] తపలవాయి సీతారామారావు భూమి

[ద] యీ నెంబరులో యీపూరి ఏరియా భూమి

[ప] దుర్గా వెంకటసుబ్బయ్యగారి భూమి

[ఉ] యీ నెంబరులోని కట్లమూడి వెంకయ్య భూమి, యీహద్దులమధ్య సెరశి 1, 2 అయింపులు యి 1-76 ట్లు తోటపల్లంభూమి, యీఆస్తి 6-5-48 తేదిన రు 1300/- ఇంకు నెల 1.కి 100.కి రు 0-8-0 లు చొప్పున సాలుసరి కాంపౌండు వడ్డీకి వ్రాసిన తనఖా దస్తావేజుమున్న 29-7-50 తేదిన రు 500/- ఇంకు నెల 1.కి 100.కి రు 1-0-0 చొప్పున వ్రాసిన తనఖా దస్తావేజులో బాకీకి లోబడి వేలము కాబడెను.

సర్కారుమదింపు రూ 1760/- లు.

—భీమన రామగోపాలం.

వాదిఅడ్వకేట్.

అంతా మనవాళ్లే

— సవిస్తర : 4 పేజీకొరవ —

ఇందులోని కొన్ని పాత్రల చిత్రణలో లోటుపుండిన కారణాన అవి గారిగుర్తుటాల్లా తోచిపోయాయి. 'గిరిజ', 'గౌరీపతి' ఇందుకు ఉదాహరణాలు. చిత్రంలో చూపించిన రీతిలోని పోమల్ గా కాకుండా విద్యార్థి విద్యార్థినులు ఎప్పుడూ పుండరని చెప్పుకోవచ్చు. కొన్ని అనవసరమైన పాత్రల్నిహూడా ప్రవేశపెట్టాడు. ముద్దుకి భద్రాచలం వెళ్లొంపాత్ర. "ఆడి మాళాళ్ళ స్త్రీలు కేవిందుర్లల్లకేమో లేవన్న పంలాపుంది. ఇందులోని సన్నివేశాలు, పాత్రలు, సంభాషణలు – కథని క్లయిమాక్సుకి తీసుకు వెళ్లవందుకల్ల ఏదో చెప్పకేని ఒక అసంతృప్తి పుండిపోతోంది.

ఆపేవారెవరూ? నిజాన్ని ....

కేణుసంగీతంలో పాటావడ్డపాటు "ఆపే వారెవరూ? నిజాన్ని అడ్డేవారెవరూ?" అన్నది. దీన్ని సెల్యూలాయిడ్ లో దర్శకుడు అద్భుతంగా మలుచుకోలేకపోయాడు. ఈపాట పిక్చరైజేషన్ ఒక్కటే చాలాగొప్పగావుంది. పాటని ఇంత చక్కగా పిక్చరైజ్ చేసినవాళ్లు మనకిలేరేమో! "నమ్మకాదని ఎవరవగలరా?" అన్నపాట అనవసరంగా పిక్చరైజు అయింది. ఈపాట చిత్రంలో కేవలోశే మాత్రమేమి?

కేణు సంగీతం ఇంపుగా వేవుంది.

నటన

కృష్ణకుమారి – స్కూల్ పూ 5 ఫోటో గ్రఫీలో, చాణక్య దర్శకత్వంలో చాలా బాగావుంది. పూర్వపుచిత్రాలన్నిటికంటే కృష్ణ బాగా పటించింది. చిదంబరంగా పి.యస్.ఆర్ నటన గొప్పగావుంది. 'రాజచంద్రప్రభో' అన్న మాటని ఎంత సహజంగా చెప్పుకచ్చారు! కోపరేటివుస్టోర్సు అధ్యక్షుడు, కేశాలయట్రస్టీఅయిన జగన్నాథంగా రంగారావు ఆపాత్రని పోషించడంలో కృతకృత్యుడే అయ్యాడు. కమిడియన్ రమణారెడ్డి కొత్త స్టైల్ చూపించాడు రావుగా పెనుమార్పు నిర్వహణ చక్కగావుంది. కొత్తహీరో వరసింహారావు పైకిరాబచ్చన్న అభిప్రాయాన్ని కలిగించాడు. సూర్యకాంతం, హేమలత పరవాలేదు. పటించడానికి జమునకి ఆస్కారంవేదీ?

చాణక్య సింహాలిజం

జీవితం గాజులాంటిది: రత్తమ్మ మరణకార్యాల్లో మాధవ అవస్థ కడుతోంటుంది. ఉద్విగ్నభరితుడయిన సత్యం పూలో వీధుల్లా గాజుతుణుపుల్ని కసుల గొడతాడు. అవస్థకడుతూన్న రత్తమ్మ కేల కొనుగుతుంది ఇంటిదగ్గర.

ఏడ్చే ఆమెకంటిసీయ కాలవట్టింది: రత్తమ్మ ఏడుస్తూ ఉంటుంది. దృశ్యం మారుతుంది. ఏడుస్తూ కూర్చున్న రత్తమ్మ లండి మంచుకి నడుస్తుంది. వంట కాలవ కోడ్డుమక్కనుంచి కిరు కి పాడుతూ ఉంటుంది.

ఉద్భుత కెరటాలకి తడుస్తున్న ఓడలా అయిందా కుటుంబం: అందరిచేతా కొల్లగొట్ట బడిన రత్తమ్మ, ఆమెకొడుకు మాత్రం భారం గాపోతూంటారు. కెరటాల్లో తడుస్తూన్న ఓడ దృశ్యాన్ని, తర్వాత చూస్తాంమనం.

పూహాపోథం మాలుతుంది: ఒకచోట పిన తండ్రి చిదంబరం రత్తమ్మ ఆస్తినంతా కొల్లగొ డుతాడు. వ్యగ్రాముంలో పరిత్రపాపై మార్పాని పున్న సత్యం, తన భవిష్యత్తునిగూర్చి పూహా పోథాలు నిర్మించుకుంటూవుంటాడు. చిదం బరం తరారి, సత్యం కడుతుండిన కోకోడ మాలతో ముగుస్తుంది.

దర్శకుడు చాణక్య తన చిత్రంలో చక్కని సింబాలిజాన్ని ప్రవేశపెట్టాడు. ముందటిపార యాకేం. దర్శకత్వం కాకుండి. ది ఏ. నాగేశ్వరరావు శిష్యుడైనా ఆయనకంటే ముంది పోడ పోయాడు. ఆద్యంతవ భవిష్యత్తులో . ఇతని దర్శకత్వం మూడూడి మంచిధాన్ని కనబరుస్తుం చాణక్యకి మా అభినందనలు.

నువ్వు నవ్వకావా నవ్వవా?

కొండేపూడి లక్ష్మీనారాయణ డైలాగుల రచన కావుంది. ఎంత భీభత్సంరుకున్న పాడ యిపరే "నువ్వు నవ్వకావా నవ్వవా?" అని మరీ వినిస్తాయి సంభాషణలు.

దిగ్మార్ది. ఆర్. ప్రసాద్ తక్కువ మొత్తంలో చక్కని చిత్రాన్ని తీసి మాపించాడు. పిరిక్షపి మెచ్చుకొన్నది

నెల్లూరుముచ్చట్లు

(7 వ పేజీకొరవ)

జిల్లాసాల్వేన్సీ పిటిషన్ల సంఖ్య పెరిగింది

1945 సం. నుండి వి పి ల సంఖ్య ఏ విధముగా పెరిగింది చిత్రీకించండి.

సంవత్సరము	వి. పి. ల సంఖ్య
1945 సం లో	13
1946 ,,	17
1947 ,,	16
1948 ,,	18
1949 ,,	22
1950 ,,	24
1951 ,,	25
1952 ,,	41
1953 ,,	69

1938 లో ఋణవిమోచనచట్టం వచ్చినందువ అంతకుముందు వందలలొలది పెరిగిన వి.పి.ల సంఖ్య తగ్గింది. కాని తిరిగా క్రమంగా పెరిగి పోతున్నది. 1952 కు 1953 కు మధ్యకి 60 కార్డు పెరిగినది. కావున దీన్నిబట్టి ఆర్థిక మాంద్యం ఏలావుందోది అర్థమౌతుంది. కావున పెంటనే మారటోరియం అవసరంగానివిపిస్తుంది.

• • •

రాష్ట్రంలో ఋణపరిస్థితులను పరిశీలించేం దుకు ఒక ప్రత్యేకసంఘం నియమించబడుతుందని వ్యవసాయమంత్రి శ్రీ ప్రకాశంగారు ఉదయమంద లంలో చెప్పారు.

• • •

యం. నారాయణగారికి శిక్ష

నెల్లూరు ఫస్టక్లాసుమేజి కోర్టు మేజిస్ట్రేటు యం. నారాయణగారింట్లో 17.10.52 తేదీ 155 కార్యంది పీసాల పట్టుకోబడిన సందర్భంలో నారాయణ, ఆయనభార్య, కొడుకు, మరదలు, మామగార్లపై కేసు పెట్టబడియుండెను. అడిషనల్ ఫస్టక్లాసు మేజిస్ట్రేటు విచారించి 18–1–54 తేదీ తీర్పుచెప్పగా నారాయణగారికి మొత్తం 4 మాసాలశిక్ష విధిస్తూ, తక్కినవారిమీద కేసు కొట్టివేసిరి. నారాయణగారు అప్పుడే అపీలు మీద విడుదలయ్యారు.

• • •

జిల్లా మేజిస్ట్రేటు

కోర్టుకు సుందరం (ముళయాళి) గారిని తమిళదాతులో పదోక్లీగా నియమిస్తూ, వీరికి బదులు గుంటూరులో పనిచేస్తున్నవారు శ్రీ తేజూర్ గారిని నియమించిరి. 22 తేదీ చార్జి తీసుకొన్నారు.

• • •

ప్రొహిబిషన్ దాడి

14 కార్తీ ఉదయం పర్కూర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టరు మాలప్పేటు పోలీసుస్టేషన్ బృందంతో వెళ్ళి నవాబుపేట కల్లెపాశీలో 12 తాటి కల్లు బానలను పట్టుకొన్నాడు. ఈ సందర్భంలో 6 మంది అరెస్టుగావింపబడ్డారు.

• • •

శాస్త్రులవారి శతాబ్ది మహోత్సవము

కమిటీవారు తెలిపినవిధంగా కళాత్రిపూర్ణ వేదం వెంకటాశాస్త్రులవారి శతాబ్దిమహోత్స వము 2114—12—0 ల వసూలయినదని, రూ 25 లు యింకా వసూలు కావలసియున్నదని, మహోత్సవముకు రు 1430–3–6 ఖర్చు యినదని, నిల్వ రు 714–8–6 మిగిలియున్నదని, కళాత్రిపూర్ణ త్సవంనిమిత్తం వసూలుచేయవలసియున్నదని, దానికి గుత్తం సుబ్బరామయ్య, భరతశోత్రం వెంకట సుబ్బయ్యగారలు సంపాదకులుగా వుండవల సినదిగా తీర్మానించినట్లున్నది. దీనికి పులంధించిన పారస్యకమును కంపు వాడ మార్చి అభిమా నోపల పంతవలెనని, యీమహోత్సవముకు విరాళములొసగిన దాతలకు యీతర మహోత్సవ మలుకు తమ కృతజ్ఞతను తెలుపుచున్నాడు.

• • •

రెడ్డి & కో

ఈవారం మేము సూచించిన పలహారై నెల్లూరు కాంచిమేజిక వేలవ తెలుపదుంలో తప్పు కోగులకు కొందరికి వ్రమిరిగా మం దు ఇ యిచ్చడానికి తాము సిద్ధంగా వున్నామని, అయితే వారికి పథ్యపాకాదులకు ఖర్చు ఇ భరించగలవారెవరైనా ముందుకువస్తే తాము సహాయపడగలమని వాగ్దానంచేస్తున్నాడు. ఎవరైనా సంస్థసేవకులు ముందుకువచ్చి ఒక కమిటీగా ఏర్పడి తిరిగా ఈ పని చేసి యీ కార్య క్రమానికి పూనుకోగలిగితే యింకనంచే పుణ్య కార్యం వుండబోదు.

జమిన్దారితు చందా

సంవత్సరచందా	రూ. 6 –8–0
విదేశాలకు	10–0–0
ఆర్థసంవత్సరచందా	3 –4–0
విడివర్తి	0 –2–0

డాక్టరు కావాలి

నెల్లూరుజిల్లా కోడూరు పంచాయితీలో మన్న పబ్లిక్ హెల్త్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో మధ్యాక్షణమున యీ క్రింది అర్హత కలిగిన ఒక డాక్టరు కావలెను. రిజిస్టర్డైన L. I. M. లేదా A · class qualifications కలిగియుండవలెను - పెన్షనర్ పబ్లిక్ హెల్త్ పంపక్సరణమునకు రూ 780/- ల. వరకూ 5–2–1954 తేదిలోగా యీ క్రిందివారికి దేవ లాగువ పంపవలెను.

కోడూరు 26-1-54. } పెన్సినిడెంటు, కోడూరు పంచాయితీ, కోడూరు - నెల్లూరుజిల్లా.

నెల్లూరు సబ్ కోర్టులో

O. S, 107 of 52. E. P. 247 of 53.

పాత్రుడు పరిశోలవమ్మ —వాది.

(3) నీలిశెట్టి అంజనేయులు —ప్రతివాది.

పైపెంబులతో పెద్యాఖండాళలా 3–వ ప్రతివాది ఆస్తి 8–3–54 తేదిన నెల్లూరు జిల్లాకోర్టు వద్ద యీలము చేయబడును.

పెద్యాఖం:– నెల్లూరు రి. డి. ఇలాకా నెల్లూరు పుర బజారువిధి 19–వ వార్డు జోడు నం 375 పదమర్రోనిలో మిద్దెకొట్టుకు వాద్దుఖం: [తూ] రాజవీధి [ద] యీ కొట్టుదారు స్వంతగోడ [ప] యీ కొట్టుతాలూకు ముల్లంగి వెంకయ్య కాళీస్థలమునకు దక్షణముగావుండే పాయిలు మాప్యంతాలూకు కాళీస్థలం, వెంబడి యీఇంటి స్వంతగోడ [ఉ] 1–వవాడ భాగమునకు రాబడి యిచ్చేదు ముల్లంగి సుబ్బరామయ్య మనూరు వెంకటసుబ్బయ్యకు విక్రయించినకొట్టుకు యీ కొట్టుకు మధ్యవుండే పుమ్మతిగోడ. ఈ వాద్దులలోని మనూరు 8 అంగణములు మిద్దె కట్టుబడి గల యిల్లు కొంతమాత్రమున్నూ పదరు యింటికి అవల కడపురభాగములో కాటుబిళ్ళ వెంక కట్టడము 1½ అంగణములున్నూ, ఈ కొట్టుక సంబంధించిన మనుష్య సాక్ష్యాలన్ను కక్షిదారు, క్రియం రూ 5500/- ల.

—ఆర్. వి. గోవిందరావు,
వాదిఅడ్వకేట్.

కుష్ఠు — బొల్లి

వగైరా మేహమవ్రణ – పెగ – నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
గ్యాలులాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ధన్వంతరి నిలయము"
గోపాలపురం : : కూడ్సుగోదావరి.

పాత్రుడుగారి **బాలసంజీవిని** [రిజిస్టర్డు]
పిల్లల లివర్ అండ్ స్లీను వ్యాధులను నివారించును
డాక్టర్. పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నె 85254 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము
అన్ని మందుల షాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి **వ్యక్షవాతనివారణీడిపో**
మా "ధన్వంతరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, హృదయవాతం, చచ్చు, తిమ్మిర్లు మొదలగు వ్యాధులకు గ్యారంటీగా పనిచేస్తాయని. మా ఫోటో కేర్డెడ్ మాత్రలు ఔషధము తాగలేని వారిచేత మింగించి వ్యాధిపరిహారము చేయబడును - యింతకుముందెవరి పరిచయంలేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతనివారిణి (రిజిస్టర్డు) ఆయుర్వేదఫార్మసీ, 202, కార్నర్ వాడివీధి - మద్రాసు.

రామారాఘవరెడ్డి ప్రకటన

(5 వ పేజీ కొనస)

రామిరెడ్డిగారి సాక్ష్యం

మూడవ పార్టీసాక్ష్యంగా పాల్గొని శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు స్టేట్‌ మెంటు యిస్తూ, 'నాంనకొంన' అనే కేసులో మిద్దెరీవుద నుండి విడుదలయిన తరువాత, కొందరువ్యక్తులతో కలసి వైకాపాలో చేరినట్లు వినడం జరిగింది. అప్పుడు 3 గంటలుంటుందని, ఫలానా వ్యక్తులు చంపబడ్డ విషయం తనకు చెప్పిందని, దొంగ పోలీసులు కూడా చెప్పిందని, మిద్దెనూద దొంగకోరుకు గల్గించి మాచిగా దొరకలేదని, తర్వాత యీ దొంగతనం విషయం డి యస్‌. పి. గారికి ఫోర్‌ చేశామని, 19 వేది వుదయం పోలీసు తనయింటికివచ్చి విచారించారని చెప్పాడు!

రామారాఘవరెడ్డి రామిరెడ్డిగారిని ఏమి క్రాస్‌ చేయలేదు.

సుబ్రహ్మణ్యం సాక్ష్యం

తర్వాత ప్రాసిక్యూషన్‌ తరఫున సాక్షిగా శ్రీమాన సుబ్రహ్మణ్యం యీ క్రిందిస్టేటుమెంటు యిచ్చాడు. "నేను బంగారుపనిచేస్తాను. నేను తరచు నేను సుబ్బంగా నెల్లూరు జిల్లాలలో రిమాండులో వుండగా రామారాఘవరెడ్డితో స్నేహంచేశాను. 15 వేది రాత్రి రామరాఘవరెడ్డి మా యింటికివచ్చి నిర్మించుటకు ఆభరణాలు యిచ్చినట్లు చెప్పాడు. విశాఖపట్టణం జైలునుండి విడుదలైనట్లు చెప్పాడు. కుమారుడు వుదయం వూరికివెళ్లివచ్చుటకు మూడురూపాయలు విచ్చమని అడిగాడు. అలాగే మూడురూపాయలు విచ్చాను 17 వేది మధ్యాహ్నం తిరిగి మా యింటికి వచ్చి ఆరోజు రాత్రి మా యింటి వద్దనే రామారాఘవరెడ్డి వుండినాడు 18 వేది వుదయం 10 గంటలకు నేను, రామారాఘవరెడ్డిలకి చిన్నబజారుకు వెళ్లినాము మరల ఇంటికివచ్చి 1—4—0 వడ్డీరూపాయకు 1—4—0 వడ్డీరూపాయకు వెళ్లి, ఏ. ఆర్‌. స్టోర్సునుండి 1—0—0 కు చిన్న టార్చిలైటుకొన్నాము. ఇరువురం కలసి ఇంటికి వచ్చేశాము. 18 వేది సాయంత్రం 4 గంటలకు, టార్చిలైటు తీసుకొని మా యింటినుండి రామారాఘవరెడ్డి వెళ్ళిపోయాడు తిరిగి 18 వేది వేకువజామున 4 గంటలకు రామారాఘవరెడ్డి మా యింటికివచ్చాడు. తనతో పాటు కొన్ని బంగారు వస్తువులనుకూడా తీసుకొని వచ్చి వాటిని మాయింటిలో వుంచి వెళ్లిపోయాడు. తిరిగి 19 వేది ఉదయం 10 గంటలకు నేను, రామారాఘవరెడ్డిలకి చిన్నబజారుకు వెళ్లినాము సలాం అండడికివెళ్లి 1—4—0 వడ్డీరూపాయకు 1—4—0 వడ్డీరూపాయకు ఏ. ఆర్‌. స్టోర్సునుండి 1—0—0 కు చిన్న టార్చిలైటుల